


RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక



## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326



రంగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 419 | పేజీలు : 8 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | సోమవారం 12 మే 2025 | వెల : 4/-




## గ్రేటర్‌లో ఇందిరమ్మ ఇళ్లు

# ఇప్పట్లో లేనట్టే

- దానిపై క్లారిటీ వచ్చాకే
- తెలంగాణలో వేగం పుంజుకున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, నిర్మాణం
- రాజధానిలో మాత్రం నత్తనడకనే
- లబ్ధిదారులను మూడు రకాలుగా విభజించినట్లు వెల్లడి
- రాజధాని హైదరాబాద్‌లో మాత్రం అంతగా పురోగతి లేదు

**హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారుల ఎంపిక, నిర్మాణ ప్రక్రియ వేగం పుంజుకుంది. రాజధాని హైదరాబాద్‌లో మాత్రం అంతగా పురోగతి లేదు. కేవలం అప్లికేషన్ల సర్వే మాత్రమే పూర్తయ్యింది. దీని ప్రకారం హైదరాబాద్‌లో సొంతంగా ఇల్లు లేకుండా, కేవలం ఇంటి స్థలం కలిగిన వారు 18 వేల మంది మాత్రమే - మిగతా3లో



### పాక్ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్‌లోనూ

## 'భారత సేన గర్జించింది'

- భారత సైన్యం పరాక్రమాన్ని ప్రదర్శించింది
- పాక్ సైనిక ప్రధాన కేంద్రమున్న రావల్పిండిలోనూ గర్జించింది
- రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్
- పాక్ ప్రజలపై భారత్ దాడి చేయలేదు
- కానీ, దాయాది మాత్రం పౌరులే లక్ష్యంగా మన దేశంపై దాడులు చేసింది



## పాక్‌కు గట్టిగా బదులివ్వాలి

- పీవోకే విషయంలో ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదు:
- పీవోకేను మాకు అప్పగించడం తప్ప పాక్‌కు వేరే మార్గం లేదు
- ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియ లేదు
- పాక్ కాల్పులు జరిపితే భారత్ దాడులు చేయడం ఖాయం
- 'వాళ్లు (పాక్) ఒక్క తూటా పేలిస్తే.. మీరు క్షిపణితో దాడి చేయండి

## తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు




- ఇంజినీరింగ్ విభాగంలో మొదటి 10 ర్యాంకులూ బాలురకే
- మొదటి మూడు ర్యాంకులూ ఏపీకి చెందిన విద్యార్థులకు

**హైదరాబాద్**

తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేశారు. ఇంజినీరింగ్ విభాగంలో మొదటి 10 ర్యాంకులూ బాలురకే వచ్చాయి. మొదటి మూడు ర్యాంకులూ ఏపీకి చెందిన విద్యార్థులకు దక్కాయి. పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడకు చెందిన పల్లా భరత్‌చంద్రకు మొదటి ర్యాంకు, నంద్యాల జిల్లా కోనాపురం వాసి ఉడగండ్ల రామ్‌చరణ్‌రెడ్డికి రెండో ర్యాంకు, విజయనగరం జిల్లాకు చెందిన హేమసాయి సూర్యకార్తీక్‌కు మూడో ర్యాంకు వచ్చాయి. హైదరాబాద్‌లోని నాచారానికి చెందిన మెండె లక్ష్మీభార్గవ్‌కు నాలుగో ర్యాంకు లభించింది. మంత్రిరెడ్డి వెంకట గణేశ్ రాయల్ - మిగతా3లో




### ఉగ్రవాదం అంతమే లక్ష్యంగా

## 'ఆపరేషన్ సిందూర్'

- తాము చేపట్టిన ఆపరేషన్‌లో 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారు
- దాడుల భయంతో ఉగ్రశిబిరాలు ఖాళీ అవుతున్నాయి
- పహల్గాంలో 26 మంది అమాయకులను ముష్కరులు పొట్టనపెట్టుకున్నారు
- పాకిస్థాన్ వణికిపోయింది: రాజీవ్ ఘాయ్
- గైడెడ్ మిస్సైల్స్‌తో ఉగ్రవాదుల శిబిరాల్ని ధ్వంసం చేశాం
- లాహోర్‌లో ఎయిర్ డిఫెన్స్ సిస్టంను నాశనం చేశాం

## పనులు మావి..

# ఫోజులు మీవా!



- ఆ ప్రాజెక్టుపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోంది: మాజీ మంత్రి ఫైర్..
- నిజం మౌనంగా ఉంటే, అబద్ధమే రాజ్యమేలుతుంది
- ఈ సామెత కాంగ్రెస్ పార్టీ తీరుకు అతికినట్టు సరిపోతుంది.

**హైదరాబాద్**

సీతారామ ప్రాజెక్టుపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందంటూ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు సీరియస్ అయ్యారు. సీతారామ ప్రాజెక్టుకు కేంద్ర జల వనరుల సంఘం, హైడ్రాలజీ అనుమతులు ఉన్నా కాంగ్రెస్ మాత్రం తెలంగాణ ప్రజలను తప్పుడు ప్రచారంతో మభ్యపెడుతోందని మండిపడ్డారు. ఈ సందర్భంగా సీతారామ ప్రాజెక్టుపై నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. కాంగ్రెస్ అబద్ధాలతో అధికారంలోకి వచ్చి, అదే అబద్ధాలతో తెలంగాణ ప్రజలను మోసం చేస్తోందని ధ్వజమెత్తారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. "ప్రభుత్వం - మిగతా3లో



### ఉగ్రవాదంలో పాకిస్థాన్‌కు

## భాగస్వామ్యం

- ఐరాస భద్రతామండలికి భారత బృందం
- మూడు గంటలల్లో పాకిస్థాన్ మాట తప్పి, బరితెగించి ఆర్‌ఎస్ పుర సెక్టార్‌లో భారత సైన్యం పై దాడి చేయడం తాజా ఉద్రిక్తతలకు కారణమైంది.
- పహల్గాంలో నరమేధానికి పాల్పడిన టెర్రరిస్టులు పాకిస్థాన్‌లోనే శిక్షణ పొందారని భారత్‌కు ఆధారాలు లభించాయి.

### సమాచార కమిషనర్లుగా

## ముగ్గురి నియామకానికి

# గ్రీన్‌సిగ్నల్

**మరో నలుగురి పేర్లపై గవర్నర్ అభ్యంతరం**




**హైదరాబాద్**

సమాచార హక్కు చట్టం కమిషనర్లుగా ప్రభుత్వం ప్రతిపాదించిన ఏడుగురిలో ముగ్గురి నియామకానికి గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ ఆమోదం తెలిపినట్లు తెలిసింది. వికారాబాద్ జిల్లాలోని కొడంగల్‌కు చెందిన న్యాయవాది, ప్రముఖ జర్నలిస్టుతోపాటు మైనార్టీ సామాజిక వర్గానికి

# ఉగ్రవాదం అంతమే లక్ష్యంగా 'ఆపరేషన్ సిందూర్'

**ఇంటర్నెట్ డెస్క్:** ఉగ్రవాదాన్ని అంతం చేసే లక్ష్యంతోనే ఆపరేషన్ సిందూర్ చేపట్టామని భారత సైన్యం వెల్లడించింది. తాము చేపట్టిన ఆపరేషన్‌లో 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపింది. దాడుల భయంతో ఉగ్రశిబిరాలు ఖాళీ అవుతున్నాయని పేర్కొంది. పహల్గాంలో 26 మంది అమాయకులను ముష్కరులు పొట్టనపెట్టుకున్నారని భారత సైన్యం వెల్లడించింది. ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి త్రివిధ దళాల అధికారులు మీడియా సమావేశంలో కీలక వివరాలు వెల్లడించారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5, పాక్‌లోని 4 ఉగ్ర శిబిరాలను నేలమట్టం చేసినట్లు తెలిపింది.




**పాకిస్థాన్ వణికిపోయింది: రాజీవ్ ఘాయ్**

"పహల్గాం దాడి తర్వాత ఉగ్రవాదులకు దీటుగా బదులివ్వాలని నిర్ణయించాం. ఉగ్రవాదులకు సరైన రీతిలో జవాబు చెప్పాలన్నదే ఆపరేషన్ సిందూర్ లక్ష్యం. సరిహద్దు అవతల ఉన్న ఉగ్ర శిబిరాలను కచ్చితమైన ఆధారాలతో గుర్తించాం. స్పష్టమైన ఆధారాలతో 9 ఉగ్రవాద శిబిరాలపై దాడులు నిర్వహించాం. ఈ దాడుల్లో 100 మంది ఉగ్రవాదులు చనిపోయారు. ఆ దాడులతో పాకిస్థాన్ వణికిపోయింది. ఆ తర్వాత మన పౌరులే లక్ష్యంగా పాకిస్థాన్ దాడులకు పాల్పడింది. అనంతరం తగిన మూల్యం చెల్లించుకుంది. భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌లో 1999 ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఫ్లైట్ ఐసీ 814 హైజాక్ ఘటన, 2019లో పుల్వామా దాడుల్లో పాల్గొన్న ముష్కరులు హతమయ్యారు. వీరిలో యూసుఫ్ అజహర్, అబ్దుల్ మాలిక్ రౌఫ్, ముదాసిర్ అహ్మద్ తదితరులు ఉన్నారు" అని ఆర్మీ డీజీఎంవో రాజీవ్ ఘాయ్ వెల్లడించారు.

**40 మంది పాక్ సైన్యం మృతి!**

"ఈ నెల 8, 9వ తేదీ రాత్రి భారత్‌పై గగనతల దాడికి పాకిస్థాన్ యత్నించింది. డ్రోన్లు, మానవరహిత విమానాలు మనవైపు దూసుకొచ్చాయి. వాటన్నింటినీ భారత గగనతల రక్షణ వ్యవస్థ సమర్థంగా తిప్పికొట్టింది. పౌరులపై దాడులను అడ్డుకున్నాం. డ్రోన్ దాడులకు ప్రతిగా పాక్ రాడార్ స్టేషన్లు, సైనిక స్థావరాలపై బలమైన దాడులు నిర్వహించాం. గగనతలం నుంచి భూతలంపై ఉన్న లక్ష్యాలను ఛేదించాం. లక్ష్యాల సాధనలో భారత్‌వైపు ఎలాంటి నష్టం లేకుండా దాడులు చేశాం. భారత్‌వైపు వచ్చిన ప్రతి డ్రోన్‌ను నిర్వీర్యం చేశాం" "లాహోర్, గుజ్రన్‌వాలా రాడార్ కేంద్రాలను ధ్వంసం చేశాం. డ్రోన్ల దాడుల సమయంలో పాకిస్థాన్ పౌరవిమానాలనూ ఆకాశంలోకి అనుమతించింది. పరిస్థితి గమనిస్తూ.. కచ్చితమైన లక్ష్యాలతో పాక్ సైనిక స్థావరాలపై దాడులు చేశాం. మొత్తంగా మూడు రోజులపాటు కొనసాగిన దాడుల్లో 35 నుంచి 40 మంది పాకిస్థాన్ సైనికులు చనిపోయినట్లు అంచనా వేస్తున్నాం" అని డీజీఎంవో స్థాయి అధికారులు పేర్కొన్నారు.

**పర్యవసానాలు రుచిచూపించాం**

"భారత వాయుసేన, క్షిపణి రక్షణ వ్యవస్థలతో సైన్యం పాక్‌కు స్పష్టమైన సందేశం ఇచ్చాం. పాక్ దుస్సాహసానికి పాల్పడితే ఎలాంటి పర్యవసానాలు ఎదురవుతాయో చూపించాం. సైన్యం, వాయుసేన చర్యలకు అనుబంధంగా అరేబియా సముద్రంలో నౌకాదళం సర్వసన్నద్ధంగా ఉంది. కశ్మీర్ నుంచి గుజరాత్ వరకు సరిహద్దు నగరాలపై డ్రోన్ దాడులకు యత్నించింది. గుంపులు గుంపులుగా డ్రోన్‌లతో దాడులకు యత్నించింది" అని త్రివిధ దళాల అధికారులు పేర్కొన్నారు.

**మళ్లీ దాడులు చేస్తే..**

"పాక్ ఎన్ని దుశ్చర్యలకు పాల్పడినా దీటుగా స్పందించేందుకు సిద్ధంగా ఉన్నాం. పాక్ ప్రతిపాదన మేరకే కాల్పుల విరమణపై అవగాహనకు వచ్చాం. అయినా కొన్ని గంటల్లోనే మళ్లీ డ్రోన్ దాడులు కొనసాగించింది. ఇదే పరిస్థితి నేడు కొనసాగితే తీవ్ర ప్రతిచర్యలు ఉంటాయి. ఉల్లంఘనలపై దీటుగా స్పందించేందుకు క్షేత్రస్థాయి అధికారులకు సైన్యాధ్యక్షుడు పూర్తి అధికారాలు ఇచ్చారు" అని డీజీఎంవో అధికారి స్పష్టం చేశారు.

# ఉగ్రవాదంపై రాజీ లేదు.. పాక్‌ని తుడిచిపెట్టేసే సత్తా మనకు ఉంది

**ముంబయి:** ఉగ్రవాదాన్ని భారత్ ఎట్టి పరిస్థితుల్లో సహించదని.. ప్రపంచ పటం నుంచి పాకిస్థాన్‌ను తుడిచిపెట్టేసే సత్తా మన దేశానికి ఉందని మహారాష్ట్ర డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే(%జునెఅఫ్ట్ర రాష్ట్రఅఅసవ%) అన్నారు. ఆదివారం ఆయన ముంబయిలో మీడియాతో మాట్లాడారు. నాలుగు రోజుల పాటు డ్రోన్, క్షిపణి దాడులతో సరిహద్దు ప్రాంతం దద్దరిల్లిన నేపథ్యంలో శనివారం భారత్ – పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన మరుసటి రోజు శిందే ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. ఉగ్రవాదంపై ఎట్టిపరిస్థితుల్లో రాజీ ఉండదని, దీన్ని సహించేది లేదంటూ ప్రధాని నరేంద్ర మోదీ పాకిస్థాన్‌కు గట్టి సందేశాన్నిచ్చారన్నారు. బాహ్యా ముప్పును ఎదుర్కొనేందుకు భారత్ సామర్థ్యాన్ని కలిగి ఉందని తెలిపారు. ఈ ప్రపంచ పటం నుంచి పాక్‌ను తుడిచిపెట్టే సామర్థ్యం భారత్‌కు ఉందన్న శిందే.. మన దేశ దృఢమైన వైఖరిని చూసి పాకిస్థాన్ నేర్చుకోవాలన్నారు. తన సొంత పరిమితులేంటో తెలుసుకొని భారత్‌తో సంబంధాలు పెట్టుకోవాలన్నారు. భారత్–పాక్ మధ్య శనివారం కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కాల్పుల విరమణ, తదనంతర పరిస్థితిపై ఇరు దేశాల మధ్య సోమవారం మధ్యాహ్నం 12 గంటలకు కీలక చర్చలు జరగనున్నాయి. హాట్‌లైన్‌లో జరగనున్న ఈ చర్చల్లో రెండు దేశాల డైరెక్టర్ జనరల్ మిలటరీ ఆపరేషన్స్‌లు పాల్గొననున్నారు.



# ప్రధాని మోదీకి జేడీ వాన్స్ ఫోన్

**న్యూఢిల్లీ:** అగ్రరాజ్యం అమెరికా సాక్షిగా భారత్–పాకిస్తాన్‌ల మధ్య కాల్పుల విరమణ చర్చలకు ముందు భారత ప్రధాని నరేంద్ర మోదీకి యూఎస్ఏ ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఫోన్ చేసి మాట్లాడారు. భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్తతలపై మోదీతో మాట్లాడారు జేడీ వాన్స్. పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు జేడీ వాన్స్. అయితే పాక్ దాడి చేస్తే తాము దాడికి దిగుతామంటూ జేడీ వాన్స్‌కు మోదీ స్పష్టం చేశారు. తమ సంయమనం బలహీనత కాదని, దేశ భద్రతపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడే ప్రసక్తే లేదని మోదీ పేర్కొన్నారు ఉగ్రవాదంపై రాజీపడే ప్రసక్తే లేదని జేడీ వాన్స్‌కు తేల్చిచెప్పారు నరేంద్ర మోదీ.

రేపు(సోమవారం) పాకిస్తాన్ తో కాల్పుల విరమణ అంశానికి సంబంధించి చర్చలు జరుగుతున్న సమయంలో జేడీ వాన్స్ ఫోన్ చేసి మాట్లాడటం చర్చనీయాంశమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ నేతృత్వంలో భారత్–పాక్‌ల మధ్య కాల్పుల విరమణ అంశంపై చర్చలు జరుగనున్న తరుణంలో జేడీ వాన్స్ ముందగా ఫోన్ చేసి మోదీతో మాట్లాడారు. అయితే అంతకమునుపే కశ్మీర్ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని మోదీ స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. పీవోకే విషయంలో భారత్ రాజీపడే ప్రసక్తే ఉండదన్నారు. దీనికి ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని అమెరికాకు పరోక్షంగా చెప్పేశారు మోదీ. పీవోకే తమదేనని, ఇందులో ఎవరు జోక్యం అవసరం లేదన్నారు. పీవోకేను తమకు అప్పగించడం ఒక్కటే పాకిస్తాన్ కు ఉన్న ఆప్షన్ అని మోదీ తెగేసి చెప్పేశారు. కాగా, భారత్, పాకిస్తాన్‌ల మధ్య చోటు చేసుకున్న ఉద్రిక్తతలు. ఆపై చోటు చేసుకున్న కాల్పుల విరమణ అంగీకారంతో పరిస్థితులు సద్దుమణిగాయి. పాకిస్తాన్ కాళ్ల బేరానికి డైరెక్ట్‌గా భారత్‌ను ఆశ్రయించకపోయినా అమెరికా అడ్డం పెట్టుకుని కాల్పుల విరమణకు వచ్చారన్నది జగమెరిగిన సత్యం. భారత్, పాక్‌లు కాల్పుల విరమణకు అంగీకారం అంటూ ముందుగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెల్లడించడమే ఇందుకు ఉదాహరణ. ఇక్కడ యుద్ధానికి కాలుదువ్వింది పాకిస్తాన్.. అసలు కాల్పులకు పాల్పడుతోంది ఎవరు?. అది పాకిస్తాన్ కాదా?. అందుకు పహల్గామ్ ఘటన సాక్ష్యం కాదా?. మరి కాల్పుల విరమణ అనేది ఇక్కడ కేవలం పాకిస్థాన్‌కే వర్తిస్తుందనేది ప్రపంచానికి అంతటికీ అర్థమైంది. అయితే దాయాది పాకిస్తాన్‌ను అంత త్వరగా నమ్మలేమన్నది కూడా తేలిపోయింది. అయితే ఈ పరిస్థితుల నేపథ్యంలో ఆపరేషన్ సిందూర్‌ను భారత్ కొనసాగించనుంది. ఈ విషయాన్ని భారత ఆర్మీ స్పష్టం చేసింది కూడా. పాక్ ఏమైనా దుశ్చర్యలకు పాల్పడితే ఆపరేషన్ సిందూర్ సిద్ధంగానే ఉందనే సంకేతాలు పంపింది భారత ప్రభుత్వం.



# పీవోకే విషయంలో ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదు

**ఢిల్లీ:** పీవోకేపై ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. కశ్మీర్ విషయంలో తమ వైఖరిని ఎట్టిపరిస్థితుల్లోనూ మార్చుకునేది లేదని తేల్చి చెప్పారు.. పీవోకేను మాకు అప్పగించడం తప్ప పాక్‌కు వేరే మార్గం లేదన్నారు మోదీ. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియ లేదని, పాక్ కాల్పులు జరిపితే భారత్ దాడులు చేయడం ఖాయమన్నారు.. 'వాళ్లు (పాక్) ఒక్క తూటా పేలిస్తే.. మీరు క్షిపణితో దాడి చేయండి' అంటూ త్రివిధ దళాలకు మోదీ ఫ్రీ హ్యాండ్ ఇచ్చారు. రేపు పాకిస్తాన్‌తో చర్చల వేళ భారత్ వైఖరి ఏమిటో ప్రధాని మోదీ ఒక్కరోజు ముందుగానే ప్రపంచానికి తేల్చి చెప్పారు. పీవోకే విషయంలో అవసరమైతే తాను మధ్యవర్తిత్వం వహిస్తానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో మోదీ వ్యాఖ్యలు మరింత ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అసలు పీవోకే విషయంలో తమకు ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని, దానిని పాక్ తమకు అప్పగించడం తప్పితే మరో మార్గం లేదని మోదీ వ్యాఖ్యానిండంతో ట్రంప్ దీనికి మధ్యవర్తిత్వం వహించాల్సిన అవసరం లేదనే విషయాన్ని మోదీ సూటిగా చెప్పేశారు. ఈ సమావేశంలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్, ఎన్ఎస్ఏ అజిత్ దోవల్,సీడీఎస్‌తో పాటు త్రివిధ దళాదిపతులు హాజరయ్యారు.

## పాక్ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్‌లోనూ 'భారత సేన గర్జించింది'



**ఇంటర్నెట్ డెస్క్:** ఆపరేషన్ సిందూర్ కేవలం సైనిక చర్యే కాదని, ఉగ్రవాదంపై పోరులో భారత రాజకీయ, సామాజిక, వ్యూహాత్మక సంకల్పానికి నిదర్శనమని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఉగ్రవాదులతోపాటు భారత వ్యతిరేక శక్తులపై మన సైన్యం ప్రతీకారం తీర్చుకుందన్నారు. భారత సైన్యం పరాక్రమాన్ని ప్రదర్శించిందని, పాక్ సైనిక ప్రధాన కేంద్రమున్న రావల్పిండిలోనూ గర్జించిందన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో బ్రహ్మోస్ ఉత్పత్తి కేంద్రాన్ని వర్చువల్‌గా ప్రారంభించిన ఆయన ఉగ్ర శక్తులకు భారత్ దీటుగా బదులిస్తుందన్నారు. ఈ ఆపరేషన్ ఉగ్రవాదంపై పోరులో దృఢ సంకల్పంతోపాటు మన సైనిక శక్తి సామర్థ్యాలను చాటిచెప్పిందన్నారు. పహల్గాం బాధితులకు న్యాయం చేకూరిందన్నారు. పాక్ ప్రజలపై భారత్ దాడి చేయలేదని, కానీ, దాయాది మాత్రం పౌరులే లక్ష్యంగా మన దేశంపై దాడులు చేసిందన్నారు.

## పుల్వామా దాడి చేసింది మేమే': పాకిస్తాన్



**ఇస్లామాబాద్:** పాకిస్తాన్ మరోసారి తన వక్రబుద్ధిని ప్రదర్శించింది. 2019 ఫిబ్రవరి 14న కశ్మీర్‌లోని పుల్వామాలో 40మంది భారత సీఆర్‌పీఎఫ్ జవాన్లు ప్రయాణిస్తున్న కాన్వాయ్‌పై దాడి వెనుక తమ హస్తం ఉందని అంగీకరించింది. ఇన్ని రోజులు పుల్వామా దాడిలో తమకు ప్రమేయం లేదన్న పాక్.. ఇప్పుడు బహిరంగంగా అంగీకరించడంపై అంతర్జాతీయ సమాజం నుంచి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ 22న పహల్గాం ఉగ్రదాడిపై పాకిస్తాన్‌కు భారత్ తగిన గుణం పాఠం చెబుతోంది. ఆపరేషన్ సిందూర్‌తో ఇండియన్ ఆర్మీ.. పాక్,పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో క్షిపణి దాడులు చేసింది. లష్కరే తోయిబా, జైషే మొహమ్మద్ ఉగ్ర స్థావరాల్ని, ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపేసింది. దీంతో భారత్ చేతిలో చావు దెబ్బ తిన్న పాకిస్తాన్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది. భారత్ కొనసాగిస్తున్న ఆపరేషన్ సిందూర్‌పై బహిరంగంగా స్పందించింది. ఇటీవల ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీజీ ఐఎస్పిఆర్ లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి,పాక్ ఎయిర్‌ఫోర్స్ ఎయిర్ వైస్ మార్షల్,పాకిస్తాన్ ఎయిర్ ఫోర్స్ డైరెక్టర్ పబ్లిక్ రిలేషన్స్ ఔరంగజేబ్ అహ్మద్ ఆపరేషన్ సిందూర్ గురించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే పుల్వామా దాడితో మా ఎత్తుగడ ఎలాంటిదో చూపించాం. మా దేశ గగనతలం, భూమి, జలాలు, ప్రజలకు ముప్పు పొంచి ఉంటే ఎట్టి పరిస్థితుల్లో రాజీపడబోం. దేశ ప్రజల రుణం తీర్చుకుంటాం. ఇప్పటికే పుల్వామాలో మా వ్యూహాత్మక చతురత ప్రదర్శించాం' అని ఔరంగజేబ్ అహ్మద్ అన్నారు. ఔరంగజేబ్ అహ్మద్ ప్రకటనతో ఇన్ని రోజులు పుల్వామా దాడి వెనుక తమ పాత్రలేదని బుకాయించిన పాకిస్తాన్ ఇప్పుడు బహిరంగంగా ఉగ్రవాదంతో నెరుపుతున్న సంబంధాల గురించి ప్రకటన చేయడంపై విమర్శలకు దారి తీసింది.

## ఉగ్రవాదంలో పాకిస్థాన్‌కు భాగస్వామ్యం.. ఐరాస భద్రతామండలికి భారత బృందం

కాల్పులు విరమణకు శనివారం రెండు దేశాలు అంగీకరించినా భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. అంగీకారం కుదిరిన మూడు గంటలల్లో పాకిస్థాన్ మాట తప్పి, బరితెగించి ఆర్ఎస్ పుర సెక్టార్‌లో భారత సైన్యం పై దాడి చేయడం తాజా ఉద్రిక్తతలకు కారణమైంది. ఈ క్రమంలో రెండు దేశాల డీజీఎంవోలు సోమవారం మధ్యాహ్నం హాట్‌లైన్‌లో చర్చలు జరుపబోతున్నారు. ఆ చర్చలపై ఇప్పుడు ఉత్కంఠ నెలకొంది. ఇదిలావుంటే పహల్గాంలో నరమేథానికి పాల్పడిన టెర్రరిస్టులు పాకిస్థాన్‌లోనే శిక్షణ పొందారని భారత్‌కు ఆధారాలు లభించాయి. ఉగ్రవాదంలో పాకిస్థాన్‌కు భాగస్వామ్యం ఉందని నిర్ధారించే ఈ తాజా ఆధారాలను ఐక్యరాజ్య సమితి భద్రతామండలికి అందజేయాలని భారత్ భావిస్తోంది. వచ్చే వారం జరుగనున్న 'యునైటెడ్ నేషన్స్ సెక్యూరిటీ కౌన్సిల్ రిసొల్యూషన్ 1267 (%ఖచీూజ=% 1267)' సాంక్షన్స్ కమిటీ సమావేశంలో తాజా సాక్ష్యాధారాలను అందజేయనుంది. అందుకోసం భారత్ ఒక బృందాన్ని భద్రతామండలికి పంపుతోంది. ఈ విసయాన్ని ప్రభుత్వంలోని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

## ఉగ్రవాదంలో పాకిస్థాన్‌కు భాగస్వామ్యం.



కాల్పులు విరమణకు శనివారం రెండు దేశాలు అంగీకరించినా భారత్–పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతూనే ఉన్నాయి. అంగీకారం కుదిరిన మూడు గంటలల్లో పాకిస్థాన్ మాట తప్పి, బరితెగించి ఆర్ఎస్ పుర సెక్టార్‌లో భారత సైన్యం పై దాడి చేయడం తాజా ఉద్రిక్తతలకు కారణమైంది. ఈ క్రమంలో రెండు దేశాల డీజీఎంవోలు సోమవారం మధ్యాహ్నం హాట్‌లైన్‌లో చర్చలు జరుపబోతున్నారు. ఆ చర్చలపై ఇప్పుడు ఉత్కంఠ నెలకొంది. ఇదిలావుంటే పహల్గాంలో నరమేథానికి పాల్పడిన టెర్రరిస్టులు పాకిస్థాన్‌లోనే శిక్షణ పొందారని భారత్‌కు ఆధారాలు లభించాయి. ఉగ్రవాదంలో పాకిస్థాన్‌కు భాగస్వామ్యం ఉందని నిర్ధారించే ఈ తాజా ఆధారాలను ఐక్యరాజ్య సమితి భద్రతామండలికి అందజేయాలని భారత్ భావిస్తోంది. వచ్చే వారం జరుగనున్న 'యునైటెడ్ నేషన్స్ సెక్యూరిటీ కౌన్సిల్ రిసొల్యూషన్ 1267 (%ఖచీూజ=% 1267)' సాంక్షన్స్ కమిటీ సమావేశంలో తాజా సాక్ష్యాధారాలను అందజేయనుంది. అందుకోసం భారత్ ఒక బృందాన్ని భద్రతామండలికి పంపుతోంది. ఈ విసయాన్ని ప్రభుత్వంలోని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

# పనులు మావి.. ఫోజులు మీవా!

-మొదటిపేజీ తరువాయి

నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ దగ్గర ఫోటోలకు పోజులిచ్చి, అదే ప్రాజెక్టుపై విమర్శలు చేయడం సిగ్గుచేటు. ప్రాజెక్టులు నిర్మించి నీళ్లు ఇవ్వడం మా తపన, ఫోటోలకు పోజులివ్వడం మీ ఘనత. మీ పాలనలో ఎడారిగా మారిన తెలంగాణ నేలని మా పాలనలో సస్యశ్యామలం చేశాం. తెలంగాణకు 50 ఏళ్లపాటు కాంగ్రెస్ పాలన సాగునీటిలో అన్యాయం చేస్తే.. తొమ్మిదిన్నరేళ్ల బీఆర్ఎస్ పాలన సాగునీటి రంగంలో విజయ బావుటా ఎగరవేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జలయజ్ఞంలో ధనదాహంతో కళ్లు మూసుకుని తెలంగాణ రైతులను అన్యాయం చేశారు. ఇప్పుడు మరోసారి తెలంగాణ నీటిని ఆంధ్రాకు తాకట్టుపెట్టేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందనే విషయాన్ని ప్రజలు గ్రహిస్తున్నారు. ప్రతీ అంశంపై బీఆర్ఎస్ పాలనపై దుమ్మెత్తి పోయడం కాదు.. మిగిలిపోయిన ప్రాజెక్టు పనులను ఇప్పటికైనా చిత్తశుద్ధితో పూర్తి చేయాలని నీళ్ల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కోరుతున్నా.



**అబద్ధాలు రాజ్యమేలుతాయి..**

నిజం మౌనంగా ఉంటే, అబద్ధమే రాజ్యమేలుతుంది. ఈ సామెత కాంగ్రెస్ పార్టీ తీరుకు అతికినట్టు సరిపోతుంది. అబద్ధాలే ఆధారంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు మళ్లీ అవే అబద్ధాలతో పాలన సాగిస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తోంది. నిజం మౌనంగా ఉంటే, అసత్యమే నిజమని నమ్మే పరిస్థితి ఏర్పడుతుంది. కావున కాంగ్రెస్ చెబుతున్న ప్రతి అబద్ధానికి ఆధారాలతో సహా నిజాన్ని ప్రజల ముందుంచడం బాధ్యతగా భావిస్తున్నాం. 2018 అక్టోబర్ 30న డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌ని బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్ర జల సంఘానికి అందజేసింది. 2021 సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లోనే 113.795 టీఎంసీల నీళ్లు ప్రతిపాదిత సీతారామ ప్రాజెక్టుకు అందుబాటులో ఉన్నాయని సీడబ్ల్యూసీ హైడ్రాలజీ విభాగం నిర్ధారించింది. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కింద 70.4టీఎంసీల నీటిని వినియోగించి 6.74లక్షల ఎకరాలకు సాగు నీటిని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు ఇవ్వొచ్చని, తాగునీటితోపాటు పారిశ్రామిక అవసరాలకు వాడుకోవచ్చని కేంద్ర ప్రభుత్వం 2021లోనే నిర్ధారించింది.

**నీటి దోపిడీ జరుగుతోంది..!**

ఇంత స్పష్టంగా సెంట్రల్ వాటర్ కమిషన్, హైడ్రాలజీ అనుమతులు ఉన్న సీతారామ ప్రాజెక్టుకు నీటి కేటాయింపులు జరగలేదని, ప్రాజెక్టుకు అనుమతులు లేవని మాట్లాడడం నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అబద్ధపు ప్రచారాలకు పరాకాష్ట. రాష్ట్ర ప్రయోజనాలను తమ సొంత రాజకీయ ప్రయోజనాలకు తాకట్టు పెట్టే కాంగ్రెస్ నాయకులు.. బీఆర్ఎస్ పార్టీ గురించి, కేసీఆర్ గురించి మాట్లాడటం హాస్యాస్పదం. కృష్ణా నదిలో తెలంగాణకు కేటాయించిన నీటి వాటాను పూర్తిగా వినియోగించుకోలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది. ఆంధ్ర పాలకులు గోదావరిలో నీటి దోపిడీకి పాల్పడుతుంటే, అడ్డుకునే సత్తా కాంగ్రెస్‌కు లేదు. ఏడాదిన్నర పాలనలో కనీసం ఒక్క ఎకరాకు నీళ్లివ్వలేని, ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేని కాంగ్రెస్ నేతలు.. బీఆర్ఎస్ సాధించిన సాగునీటి విజయాలను తమ ఘనతగా చెప్పుకుంటున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ నీటి దోపిడీని అడ్డుకోకుండా పదవుల కోసం పెదవులు మూసుకున్న హస్తం నేతలు, ఇప్పుడు మరోసారి తెలంగాణ నీటిని అప్పనంగా కిందకు వదులుతూ రాష్ట్ర ప్రయోజనాలను ఏపీకి తాకట్టు పెడుతున్నారు.

**అవి చేసింది మీరే కదా?**

అబద్ధాన్ని వందసార్లు చెప్తే నిజమవుతుందనే భ్రమలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఉన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు చేసిన అన్యాయాలు మరిచిపోయారా?. రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ వంటి ప్రాజెక్టులు తెలంగాణకు నష్టం కలిగించి ఆంధ్రాకు లాభం చేకూర్చేలా చేపట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమే కాదా?. ఇందిరా సాగర్ ప్రాజెక్ట్ హెడ్ వర్క్ ఆంధ్రాలో పెట్టి, శాశ్వతంగా తాళం వేసింది మీరే కదా?. రాజీవ్ సాగర్ పైప్‌లైన్ కిన్నెరసాని వన్యప్రాణి కేంద్రం గుండా వేసి అనుమతులు రాకుండా చేసింది మీరు కాదా?. కృష్ణా జలాల్లో తెలంగాణ నీటి హక్కులను కాపాడలేని కాంగ్రెస్ చేతగాని తనం వల్ల సాగర్ ఆయకట్టుకు కరవు వచ్చింది. రైతులను ఆదుకునేందుకు గోదావరి జలాలే ఏకైక మార్గమని ముందుగానే గ్రహించిన కేసీఆర్.. సీతారామ ఎత్తిపోతల పథకాన్ని రూపొందించారు. మీరు సృష్టించిన అంతర్రాష్ట్ర సమస్యలు, అటవీ అనుమతుల ఇబ్బందులను అధిగమించేందుకు కేసీఆర్ సమీకృత సీతారామ ప్రాజెక్టును రూపకల్పన చేశారు.

**90 శాతం పనులు చేశాం..**

ఈ పథకం ద్వారా రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్ ప్రాజెక్టుల్లో ప్రతిపాదించిన 3.33 లక్షల ఎకరాల ఆయకట్టుతోపాటు అదనంగా మరో 3.41 లక్షల ఎకరాలకు నీరందించారు. నిల్వ సామర్థ్యాన్ని 1.2 టీఎంసీల నుంచి 10 టీఎంసీలకి పెంచి రూ.7,967 కోట్లతో పనులు ప్రారంభించారు. ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో 6.74 లక్షల ఎకరాలకు సాగునీరు, వందలాది గ్రామాలకు తాగునీరు అందించే ఈ ప్రాజెక్ట్ ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేస్తుంటే రాజకీయ భవిష్యత్తు ఉండదన్న అక్కసుతో కాంగ్రెస్ నేతలు విమర్శలు చేస్తున్నారు. గతంలో మీరే చేపట్టిన రాజీవ్ సాగర్, ఇందిరా సాగర్‌తో పోలిస్తే సమీకృత సీతారామ ప్రాజెక్టులో నీటి కేటాయింపు 33 టీఎంసీ నుంచి 70.40 టీఎంసీకి పెరిగింది. పైప్‌లైన్ పొడవు 77 కి.మీ. నుంచి 8.56 కి.మీ.కు తగ్గింది. ఆయకట్టు 3.33 లక్షల నుంచి 6.74 లక్షల ఎకరాలకు పెరిగింది. అంతర్రాష్ట్ర సమస్యలు, అటవీ అనుమతుల సమస్యలు లేవు.

అటువంటి ప్రాజెక్టుపై కాంగ్రెస్ నేతలే నాడు గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేసి పనులు నిలిపివేశారు. పర్యావరణ అనుమతులు రావడానికీ అడ్డుపడ్డారు. కేంద్రం ఆటంకాలు, కాంగ్రెస్ కుట్రలను ఛేదించి 90 శాతం పనులను పూర్తి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం. ఆ పాజెక్టుకు అనుమతులు లేవంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడడం అవగాహన రాహిత్యమే. టీఏసీ తప్ప అన్ని అనుమతులు పూర్తి చేశాం. అధికారులతో మాట్లాడి వాస్తవాలు తెలుసుకోవాలని మంత్రికి సూచిస్తున్నామని" అన్నారు.

# ఎల్ఆర్ఎస్‌తో 200 కోట్ల పైగా ఆదాయం




**హైదరాబాద్ :** తెలంగాణలో హాట్ టాపిక్‌గా ఉన్న లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం.. లేఔట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ ఎల్ఆర్ఎస్ గడువు ముగిసింది. అయితే ఇకపై కూడా ప్రజలు ఎల్ఆర్ఎస్ ఫీజులు చెల్లించవచ్చని.. కాకపోతే రాయితీ వర్తించదని అధికారులు తెలిపారు. హెచ్ఎండీఏ పరిధిలో ఎల్ఆర్ఎస్ కింద రూ.218 కోట్ల ఆదాయం సమకూరింది. ఇటీవల పెంచిన మూడు రోజుల గడువు కూడా ముగియడంతో ఇక నుంచి ఎల్ఆర్ఎస్ ఫీజులపై రాయితీ ఉండదని అధికారులు స్పష్టం చేశారు.ఎల్ఆర్ఎస్ గడువు ముగిసినా సరే.. సమస్యలు మాత్రం అలానే ఉన్నాయి. కొందరు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించి రెండు నెలలు గడిచినా ప్రొసీడింగ్స్ ఇంకా పూర్తి కాలేదు. దాంతో నెలల నుంచి ప్రొసీడింగ్స్ కోసం ఇంకా ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొని ఉందిన. అయితే ఉన్నతస్థాయిలో.. హెచ్ఎండీఏ, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల సిబ్బంది మధ్య సమన్వయం లేకపోవడంతో ఇప్పటికీ ఎల్1 అనుమతుల్లో జాప్యం కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఎల్ఆర్ఎస్ ప్రారంభమైనప్పటి నుంచి గడువు ముగిసే వరకు హెచ్ఎండీఏ పరిధిలో సుమారు 70 వేల మందిపైనే రుసుము చెల్లించగా...కేవలం 4 వేల వరకు మాత్రమే ప్రొసీడింగ్స్ జారీ చేశారు. రుసుము చెల్లించిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను తొలుత క్షేత్రస్థాయిలో (ఎల్1 క్లియరెన్సు) పరిశీలిస్తారు.ప్రారంభంలో రెవెన్యూ నుంచి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, ఇరిగేషన్ నుంచి ఏఈ, తర్వాత హెచ్ఎండీఏ నుంచి జేపీవో లేదా ఏపీవో పరిశీలించి నివేదికను అనుమతులకు పంపిస్తారు. అయితే ఇప్పటికే ఎల్1 తనిఖీలు పూర్తయినా.. ప్రొసీడింగ్స్ ముందుకు కదలడం లేదు. ఇందు కోసం చాలామంది హెచ్ఎండీఏ చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ఫీజు చెల్లించిన వారందరికీ నెల రోజుల్లో ప్రొసీడింగ్స్ జారీ చేస్తామని అధికారులు చెబుతున్నారు.వాస్తవానికి ఎల్ఆర్ఎస్ గడువు.. మార్చి 31కే ముగిసింది. అయితే అప్పటికి కూడా చాలా మంది ఎల్ఆర్ఎస్ చేయించుకోకపోవడంతో ప్రభుత్వం మరో గడువు ఇచ్చింది. ఏప్రిల్ 30 వరకు ఎల్ఆర్ఎస్ గడువు పెంచారు. మేనెల ప్రారంభం నాటికి గడువు ముగిసినా.. ఇంకా కొంతమంది మిగిలే ఉన్నారు. అందుకే.. ప్రభుత్వం మరో 3 రోజులు ఛాన్స్ ఇచ్చింది. ఇప్పటి వరకు 25 శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్ చేయించుకునే అవకాశం ఉండేది. ఇప్పుడు గడువు ముగియడంతో.. రాయితీ వర్తించదు.ప్రభుత్వం అధికారికంగా లేని లేఅవుట్లను అధికారికంగా మార్చేందుకు తెచ్చిన స్కీమే ఎల్ఆర్ఎస్. అలాంటి భూములు ఉన్నవారు.. ఆ భూములకు పక్కా లెక్కలు రాయించుకొని, వాటిని చట్టబద్ధంగా పొందుతారు. అలా పొందేందుకు బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలోనే.. అనగా 2020లో ఈ ఎల్ఆర్ఎస్ స్కీమ్ వచ్చింది.

# స్వచ్ఛ పల్లెలు కోసం యాప్



**హైదరాబాద్ :** గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. అందులో భాగంగా స్వచ్ఛ పల్లెలే లక్ష్యంగా సరికొత్త యాప్‌ను రూపొందించింది.తద్వా రా చెత్త సేకరణ సమస్యకు శాశ్వత పరిష్కా రం చూపనుంది. ఎన్ని చర్యలు చేపట్టినా పం చాయతీల్లో చెత్త సేకరణ సరిగా ఉండకపోవడం, డంపింగ్ యార్డులతో పంచాయతీల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు స్వచ్ఛదనం పెంచే దిశలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు కార్యాచరణను రూపొందించారు. దీంతో చెత్త సేకరణ పర్యవేక్షణ కోసం ప్రత్యేక యాప్ ను రూపొందించారు. వారం, పది రోజుల్లో ఈ యాప్ అందుబాటులోకి రానున్నది.ఇప్పటికే పంచాయతీ కార్యదర్శులకు పీఎస్ యాప్ అందింది. ఆ యాప్‌లో పంచాయతీ ల నిర్వహణపై ఎప్పటికప్పుడు సమాచారా న్ని పొందుపరుస్తున్నారు. ప్రతిరోజు కాలువలు, వీధులు, ఇన్ స్టిట్యూషన్లను శుభ్రపరి చే సమాచారం, ఫొటోలను చేరుస్తున్నారు.ఇప్పుడు అదే యాప్‌లో మరో ఆప్షన్‌ను ప్రభుత్వం చేర్చింది. ఆ ఆప్షన్ ద్వారా ప్రతిరోజు గ్రామంలో ఎన్ని నివాసాల నుంచి చెత్త సేకరించారు. ఎంత మేర చెత్త పోగయ్యింది. అందులో తడి చెత్త, పొడి చెత్త ఎం త వంటి సమాచారాన్ని పంచాయతీ కార్యదర్శులు అప్‌లోడ్ చేయనున్నారు.యాప్‌లో అప్‌లోడ్ చేసిన సమచారాన్ని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నారు. సేకరించిన చెత్తను ఎక్కడో ఒక చోట డంప్ చేయకుండా చర్యలుతీసుకోనున్నారు. తడి చెత్తను 60 రోజులో ఎరువుగా మార్చాలి, కేజీ పొడి చెత్త 60 రోజుల్లో 150 గ్రాముల ఎరువుగా మారుతుంది.ప్లాస్టిక్, సీసాలు వంటి పొడి చెత్తను ప్లాస్టిక్ డిస్పోస్ కేంద్రాలకు తరలించడం లేక అమ్మేయడం చేస్తారు. ఎట్టి పరిస్థితుల్లో గ్రామాల్లో డంప్ చేయకూడదని ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో ఒక్కో వ్యక్తి కనీసం 100 గ్రాముల చెత్తను జనరేట్ చేస్తారని అంచనా.దానికనుగుణంగా ఆయా గ్రామాల్లో అంత మేర చెత్త సేకరణ జరగకపోతే పారిశుధ్య నిర్వహణ సరిగా లేనట్టుగా గుర్తిస్తారు. అలాంటి సందర్భంలో పంచాయతీ కార్యదర్శిని అప్రమత్తం చేసి, చెత్త సేకరణ ప్రక్రియను మెరుగుపరిచేలా అధికారులు ఆదేశాలిస్తారు. యాప్ ద్వారా నిత్యం చెత్త సేకరణ ప్రక్రియను పర్యవేక్షించడం ద్వారా గ్రామాల్లో స్వచ్ఛదనం పెరుగనున్నది.

## తెలంగాణ ఎప్‌సెట్ ఫలితాలు..

-మొదటిపేజీ తరువాయి

(మాదాపూర్)కు ఐదో ర్యాంకు, సుంకర సాయి రిశాంత్‌రెడ్డి (మాదాపూర్) ఆరో ర్యాంకు, రష్మిత్ బండారి (మాదాపూర్) ఏడో ర్యాంకు, బనిబ్రత మాజీ (బడంగ్‌పేట్)కు ఎనిమిదో ర్యాంకు, కొత్త ధనుష్‌రెడ్డి (హైదరాబాద్)కు తొమ్మిదో ర్యాంకు, కొమ్మ కార్తీక్ (మేడ్చల్)కు పదో ర్యాంకు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు.

**అగ్రికల్చర్-ఫార్మాలో..**

అగ్రికల్చర్-ఫార్మా ఫలితాల్లో మేడ్చల్‌కు చెందిన సాకేత్‌రెడ్డికి మొదటి ర్యాంకు వచ్చింది. కరీంనగర్‌కు చెందిన సబ్బాని లలిత్ వరేణ్య (కరీంనగర్)కు రెండో ర్యాంకు, వరంగల్‌కు చెందిన అక్షిత్‌కు మూడో ర్యాంకు లభించాయి. సాయినాథ్ (కొత్తకోట, వనపర్తి)కు నాలుగో ర్యాంకు, బ్రాహ్మణి (మాదాపూర్)కి ఐదో ర్యాంకు, గుమ్మడిదల తేజస్ (కూకట్‌పల్లి)కు ఆరో ర్యాంకు, అభిరానందన్‌రెడ్డి (నిజాంపేట)కు ఏడో ర్యాంకు, భానుప్రకాశ్‌రెడ్డి (సరూర్‌నగర్)కి ఎనిమిదో ర్యాంకు, శామ్యూల్ సాత్విక్ (హైదర్‌గూడ)కు తొమ్మిదో ర్యాంకు, అద్దుల శశికరణ్‌రెడ్డి (బాలాపూర్)కి పదో ర్యాంకు వచ్చాయి

## సమాచార కమిషనర్లుగా ముగ్గురి నియామకానికి గ్రీన్‌సిగ్నల్




-మొదటిపేజీ తరువాయి

తెలిపినట్లు ప్రచారం జరుగుతోంది. మరోవైపు.. కోదాడ ఎమ్మెల్యేగా పోటీ చేసిన వ్యక్తి, అధికారపార్టీలో క్రియాశీలకంగా పని చేసిన ఇద్దరితోపాటు మరో మహిళ పేరును గవర్నర్ తిరస్కరించినట్లు సమాచారం. ఈ మేరకు గవర్నర్ అభ్యంతరాలను నివృత్తి చేసే పనిలో ప్రభుత్వం ఉన్నట్లు తె లుస్తోంది. గవర్నర్ ఆమోదం పొందిన ముగ్గురి నియామకానికి సంబంధించి సోమవారం ఉత్తర్వులు వెలువడనున్నాయని సమాచారం.

## గ్రేటర్‌లో ఇందిరమ్మ ఇళ్లు ఇప్పట్లో లేనట్టే

-మొదటిపేజీ తరువాయి

అర్హులున్నారు. ఇల్లు, ఇంటి స్థలం పూర్తిగా లేని వారు భారీగా 8 లక్షల వరకు ఉన్నారు. అందులో గత బీఆర్?ఎస్? సర్కారు హయాంలో రెండు పడక గదుల ఇళ్లు కేటాయించాలని అర్జీ పెట్టుకున్న పేదలే 80 శాతం ప్రజలు ఉన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్? ప్రభుత్వం రాజధానిలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు. మూసాపేట, కూకట్‌పల్లి, అంబర్‌పేట్, వనస్థలిపురం, కైత్లాపూర్ తదితర ప్రాంతాల్లో ప్రభుత్వ, నిషేధిత భూముల్లో నోటరీ పత్రాలతో రేకుల షెడ్లు వేసుకొని లక్షలాది మంది నివసిస్తున్నారు. ప్రస్తుత రూల్స్? ప్రకారం నోటరీ స్థలాలు పూర్తిగా ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అనర్హమైనవి.

**3 రకాలుగా విభజన**

ఎల్1: ఇంటి స్థలం కలిగి, సొంత ఇల్లు లేని వారు

ఎల్2: సొంత ఇల్లు, ఇంటి స్థలం లేని వారు

ఎల్3: ఇల్లు కలిగిన వారు

ఇంటింటి సర్వేకు అధికారులు వెళ్లినప్పుడు ఇంట్లో లేకపోవడం, ఇందిరమ్మ పథకం వద్దని విముఖత చూపిన వారి దరఖాస్తులను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిలిపివేసింది.

ఎలా చేద్దాం ? : గత బీఆర్ఎస్ సర్కారు మాదిరి అపార్ట్‌మెంట్లు నిర్మించి ఇవ్వడం, లేదంటే 60 గజాల స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టించడమనే రెండు ప్రత్యామ్నాయ మార్గాలు ప్రభుత్వం ముందున్నాయి. భూమి ఇచ్చి, ఇల్లు కట్టించి ఇవ్వడమనేది ప్రస్తుతమున్న పరిస్థితుల్లో సాధ్యపడదనే అభిప్రాయం ఉన్నతాధికారుల్లో ఉంది. బీఆర్?ఎస్? సర్కారు మాదిరి మరో లక్ష రెండు పడక గదుల ఇళ్లను నిర్మించి అర్హులకు అందజేయడమనే ప్రక్రియ మంచిదని ఓ సీనియర్ ఇంజినీరు ఈటీవీ భారత్?తో అన్నారు. నిర్మాణంలో ఉన్న 30 వేల ఇళ్లకు నిధులిచ్చి, మరో లక్ష ఇళ్లను నిర్మిస్తే పేదల సొంతింటి కల త్వరలోనే నెరవేరుతుందని ఆయన తెలిపారు.

## ఎకరం భూమి 95 లక్షలు

**వరంగల్ :** వరంగల్ మామునూరు విమానాశ్రయ పునరుద్ధరణ ప్రాజెక్టు ఊహించిన దానికంటే ఎక్కువ సమయం తీసుకుంటోంది. దశాబ్దాలుగా నిరుపయోగంగా ఉన్న ఈ విమానాశ్రయానికి మళ్లీ పూర్వ వైభవం తీసుకురావాలన్న ప్రభుత్వ సంకల్పానికి భూసేకరణ అతిపెద్ద అవరోధంగా నిలిచింది. అయితే.. ఇప్పుడు ఆ అడ్డంకి తొలగిపోయే సూచనలు కనిపిస్తున్నాయి. జిల్లా కలెక్టర్ సత్యశారద నేతృత్వంలోని అధికారుల బృందం గత కొద్ది రోజులుగా భూములు కోల్పోతున్న రైతులు, నిర్వాసితులతో జరిపిన నిరంతర చర్చలు ఫలించాయి. ఎట్టకేలకు తమ భూములను విమానాశ్రయ అభివృద్ధికి ఇవ్వడానికి రైతులు సానుకూలంగా స్పందించడం శు భపరిణామం.వరంగల్ నగరానికి అత్యంత సమీపంలో మామునూరు విమానాశ్రయం ఉండటంతో ఇక్కడి భూములకు మంచి విలువ ఉంది. అందుకే రైతులు తమకు మెరుగైన నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. నిర్వాసిత గ్రామాలైన ఖిలా వరంగల్ మండలంలోని నక్కలపల్లి, సంగెం మండలంలోని గుంటూరుపల్లి, గాడిపల్లిలో రెవెన్యూ అధికారులు ఇప్పటికే భూముల వివరాల సర్వేను పూర్తి చేశారు. ఈ ప్రక్రియలో భాగంగా.. భూముల హద్దులు గుర్తించడం.. వాటి యాజమాన్య హక్కులను నిర్ధారించడం వంటి పనులు జరిగాయివరంగల్ ఎయిర్‌పోర్టు ఆలస్యానికి కారణం వారే: కేంద్రమంత్రి రామ్మోహన్ప్రస్తుతం మామునూరు విమానాశ్రయంలో భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ (ఏఏఐ) ఆధీనంలో 696.14 ఎకరాల భూమి ఉంది. విమానాశ్రయాన్ని విస్తరించేందుకు అధికారులు అదనంగా 136 మంది రైతుల నుండి మరో 253 ఎకరాల భూమిని సేకరిస్తున్నారు. ఈ భూసేకరణ కోసం గత సంవత్సరమే రాష్ట్ర ప్రభుత్వం రూ. 205 కోట్లను విడుదల చేసింది. భూసేకరణ ప్రక్రియ ఒక కొలిక్కి రాగానే విమానాశ్రయ అభివృద్ధి పనులు ప్రారంభించేందుకు కేంద్ర విమానయాన శాఖ కూడా ఇప్పటికే రూ. 450 కోట్లు కేటాయించింది. భూసేకరణ పూర్తయిన విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలియజేయగానే, ఏఏఐ విమానాశ్రయ విస్తరణ పనులను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించనుంది. నిర్వాసితులకు చెల్లించే నష్టపరిహారం విషయంలో అధికారులు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాజెక్టులకు గతంలో చెల్లించిన పరిహారం మరియు ఇతర సంబంధిత అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత.. నిర్వాసితులకు జనరల్ అవార్డు ప్రకారం ఎకరాకు రూ. 65 లక్షల చొప్పున ఇవ్వాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. అయితే.. జిల్లా కలెక్టర్‌కు ఉన్న విచక్షణాధికారాలను ఉపయోగించి ఈ జనరల్ అవార్డుకు మరో 50 శాతం వరకు పెంచి ఇచ్చే అవకాశం కూడా ఉంది. ఒకవేళ ఇది నిజమైతే.. నిర్వాసితులకు ఎకరాకు దాదాపు రూ. 95 లక్షల వరకు నష్టపరిహారం అందే అవకాశం ఉంది. ఒకవేళ ఇంత భారీ మొత్తం పరిహారం చెల్లిస్తే.. రాష్ట్రంలో ఇప్పటివరకు భూమి కోల్పోయిన నిర్వాసితులకు ఇచ్చిన అత్యధిక మొత్తం ఇదే అవుతుంది.

# సంపాదకీయం

## సముచిత నిర్ణయాలు

స్వీయ లోటుపాట్లను సరిదిద్దుకోవటంలో న్యాయవ్యవస్థ సక్రమంగా వ్యవహరించటం లేదన్న విమర్శలు వస్తున్న నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం తీసుకున్న రెండు నిర్ణయాలు ఎన్నదగి నవి. ఇప్పటికే 21 మంది న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను వెల్లడించగా, వాటిని సుప్రీంకోర్టు వెబ్‌సైట్‌లో పొందుపరిచారు. మొన్న మార్చి 4న ఢిల్లీలోని తన అధికార నివాసంలో భారీ యెత్తున కరెన్సీ కట్టలు బయటపడిన ఉదంతంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసనకు చర్యలు తీసుకోవాలంటూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకూ, ప్రధాని నరేంద్ర మోదీకీ లేఖ రాయటం కీలక పరిణామం. ఆ ఉదంతంపై విచారణకు నియమించిన ముగ్గురు సభ్యుల కమిటీ ఇచ్చిన నివేదికనూ, జస్టిస్ వర్మ ఇచ్చిన ప్రత్యుత్తరాన్ని కూడా దానికి జతపరిచారు. అవినీతి మకిలి అంటిన న్యాయమూర్తుల్ని తొలగించటమనే ప్రక్రియ చాలా సుదీర్ఘమైనదీ, సంక్లిష్టమైనదీ. న్యాయమూర్తిపై ఆరోపణలొచ్చినప్పుడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి అంత ర్గత విచారణ కమిటీని నియమించటం, అది ఇచ్చే నివేదికపై నిందపడిన న్యాయమూర్తి అభిప్రా యాన్ని కోరటం, ఆ తర్వాత అవసరమనుకుంటే రాజీనామా లేదా స్వచ్ఛంద పదవీ విరమణ చేయమని అడగటం రివాజుగా వస్తోంది. అందుకు నిరాకరిస్తే పార్లమెంటులో అభిశంసన తీర్మానం ద్వారా తొలగించమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సిఫార్సు చేస్తారు. ఈ తీర్మానం కోసం ఇచ్చే నోటీసుపై లోక్‌సభలో కనీసం 150 మంది ఎంపీలూ, రాజ్యసభలో కనీసం 50 మందిఎంపీలూ సంతకాలు పెట్టాల్సివుంటుంది. ఆ తీర్మానాన్ని అనుమతించాలో లేదో స్పీకర్ లేదా రాజ్య సభ చైర్మన్ నిర్ణయిస్తారు. రాజ్యాంగంలోని 124, 218 అధికరణలు దుర్వర్తన లేదా అసమర్థత ఆరోపణల ఆధారంగా న్యాయమూర్తుల తొలగింపునకు అవకాశాన్నిస్తున్నాయి. అయితే ఇన్ని దశా బ్దాల్లో ఈ ప్రక్రియ కింద పదవిని కోల్పోయిన న్యాయమూర్తి ఒక్కరూ లేరంటే ఆశ్చర్యం కలుగుతుంది. అలాగని ఫిర్యాదుల సంఖ్య తక్కువేం లేదు. 2017%-%2021 మధ్య సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికీ, వివిధ హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులకూ 1,631 ఫిర్యాదులు వచ్చాయని చెబుతున్నారు. అయితే అంతర్గత విచారణ ప్రక్రియ రహస్యమైనది కావటంవల్ల ఎంతమంది న్యాయమూర్తులపై విచారణ జరిగిందో, ఎందరిపై చర్యలు మొదలయ్యాయో తెలియదు. తొలిసారి 1993లో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వి.రామస్వామిపై నిధుల దుర్వినియోగం విషయంలో వచ్చిన ఆరోపణల పర్యవసానంగా పార్లమెంటులో అభిశంసన ప్రక్రియ నడిచింది. అప్పట్లో ఆయనపై వచ్చిన 14 ఆరోపణల్లో పదకొండింటికి ఆధారాలున్నాయని తేల్చారు. తీరా పార్లమెంటులో అభిశంసన తీర్మానంపై జరిగిన వోటింగ్‌కు కాంగ్రెస్ గైర్హాజర్ కావటంతో అది వీగిపోయింది. 2009లో అప్పటి సిక్కిం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ పీడీ దినకరన్‌పైనా ఆదాయానికి మించి ఆస్తులున్నాయన్న అభియోగం వచ్చింది. అభిశంసన ప్రక్రియ ప్రారంభం కాగానే ఆయన రాజీనామా చేయటంతో అది అర్ధాంతరంగా ముగిసింది. మద్రాస్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కె. వీరాస్వామిపై అవినీతి కేసులో సీబీఐ చార్జిషీటు నమోదు చేసింది. కానీ విచారణ ముందుకు సాగకుండా ఆయన అన్నివిధాలా ప్రయత్నించారు. చివరకు 2010లో ఆయన మరణించారు. అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్ విశ్వహిందూ పరిషత్ సభలో చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. సుప్రీంకోర్టు కొలీజియం బహిరంగ క్షమాపణ చెప్పాలని, వివరణనివ్వాలని కోరింది కూడా. కానీ ఇంతవరకూ అదేం జరగలేదు. అదే హైకోర్టుకు చెందిన జస్టిస్ ఎస్ఎన్ శుక్లా అవినీతిపై అంతర్గత కమిటీకి ఆధారాలు లభ్యమయ్యా యన్నారు. కేసుల విచారణ పని అప్పగించటం మానే శారు. కానీ ఆయన రిటైరయ్యేవరకూ న్యాయ మూర్తిగా జీతభత్యాలు తీసుకుంటూనే వున్నారు. అందుకే అవినీతి ఆరోపణలున్న ప్రభుత్వోద్యో గులూ, రాజకీయ పక్షాల నేతల మాదిరి న్యాయమూ ర్తులపై విచారణ సాగటం లేదన్న విమర్శలుంటున్నాయి. జస్టిస్ వర్మ వ్యవహారశైలి మొదటినుంచీ అనుమానాలకు తావిచ్చేదిగావుంది. మార్చి 14%-%15 రాత్రి అగ్నిప్రమాదం జరిగినప్పుడు కొన్ని కరెన్సీ కట్టలు తగలబడినా, మిగిలినవి సురక్షతంగా వున్నాయని మొదటగా అక్కడికొచ్చిన అగ్ని మాపక సిబ్బంది, పోలీసులు చెప్పగా... అటుపై బాగున్న కట్టలు మాయమయ్యాయి. దీనిపై జస్టిస్ వర్మ వివరణ సంతృప్తికరంగా లేకపోవటంతో వ్యవహారం అభిశంసన వరకూ వెళ్లింది. ఇప్పటికే కేసుల విచారణనుంచి ఆయన్ను తప్పించారు. నిజానికి జస్టిస్ వర్మ ఉదంతం ప్రభావంతోనే న్యాయవ్యవస్థపై నింద పడకూడదన్న ఉద్దేశంతో జస్టిస్ సంజీవ్ ఖన్నా న్యాయమూర్తుల ఆస్తుల ప్రకటన నిర్ణయం తీసుకున్నారు. మన దేశంలో న్యాయమూర్తులు ఆస్తులు ప్రకటిస్తున్నా ఎవరైనా సమాచార హక్కు చట్టంకింద కోరితే తప్ప వివరాలు బహిరంగపరిచే విధానం లేదు. బ్రిటన్, కెనడాల్లోనూ అంతే. అయితే అమెరికా, దక్షిణ కొరియా, అర్జెంటీనా, రష్యాల్లో చట్టప్రకారం న్యాయమూర్తుల ఆస్తుల వెల్లడి తప్పనిసరి. ఏదేమైనా జస్టిస్ సంజీవ్ ఖన్నా తాజా నిర్ణయం పారదర్శకత దిశగా ఒక కీలకమైన ముందడుగనే చెప్పాలి. అయితే నిందపడిన న్యాయమూర్తులను లోక్‌పాల్ చట్టం కింద విచారించవచ్చునా లేదా అన్నది ఇంకా తేలాల్సేవుంది. మొత్తానికి స్వీయప్రక్షాళనకు న్యాయవ్యవస్థ నడుం బిగించటంప్రశంసనీయమైన పరిణామం.

# మనం మనలా ఉండటమే విజయం

2025, మే 10వ తేదీన'పాకిస్థాన్! యుద్ధం చేయలేదుబీ చేయకుండా ఉండలేదుబీ చేస్తే ఉండేలా లేదు!' ధాము నర్మాల అనే జర్నలిస్ట్ మిత్రుడు రాసిన పై లైన్ ప్రస్తుత యధార్థ స్థితిని చెప్తున్నది. అయితే, పాక్-భారత్‌ల బలాబలాలుబీ అంతర్జాతీయ అంశాలుబీ దౌత్య పరిభాషబీ మతానికీ, ఉగ్రవాదానికీ సారూప్య వైరుధ్యాలు ఇవేవీ పట్టకుండా ఊగిపోతున్న రెండు శిబిరాలు మన దేశమంతా గోచరిస్తున్నయి. సామాజిక మాధ్యమాల్లో వీటి ప్రతినిధిత్వం స్పష్టంగా కనిపిస్తున్నది. 'భారతదేశం ఇంటాబయటా విధ్వంసానికి పాల్పడుతున్నది. యుద్ధం ఎవరికీ మంచిది కాదు%ౌ%' లాంటి సువచనాలు అలవోకగా దొరలిస్తున్నది ఒక శిబిరం. 'ఇదే అదను, పాక్‌ను నేలమట్టం చేయాలి' అంటూ ఊగిపోతున్నది మరొక శిబిరం.

బీ.ఆర్. చోప్రా 'మహాభారత్' సీరియల్ కాలం లాగా మనం నిర్మోహంగా చూడగలిగితే చాలా విషయాలు స్పష్టమవుతయి. పాకిస్థాన్ కంటే మెరుగైన సమాజపు పౌరులుగా భారతీయులకు ఈ దృష్టి అవసరం. ఈ వ్యాసం ఆ ప్రయత్నంలో భాగమే.

పహల్గాం ఊచకోత ఉగ్రవాదానికి, మతానికి హద్దు చెరిపివేసింది. మతం అడిగి, ఖురాన్ కల్మా చదవగలరో, లేదో అడిగి మరీ చంపడం ముమ్మాటికీ దారుణ హత్యలే. పాకిస్థాన్ మసీదుల్లో సైతం బాంబులు పేల్చి, సాటి ముస్లింలను బలిగొన్న సంఘటనల సందర్భంలో 'ఉగ్రవాదానికి మతం లేదు' అనగలిగే మా బోంట్లను పహల్గాం అశక్తులను చేసింది. గతంలో కూడా హిందూ-ముస్లిం మత ఘర్షణలు, కర్ఫ్యూలను మనం చూసినం. కట్టూబొట్టు చూసి పరస్పరం చంపుకొన్న విషాదం మనకు ఎరుకే. అయితే ఈ ధోరణి క్రాస్-బోర్డర్ టెర్రరిజానికి వ్యాపించడం కొత్త పరిణామం.

భారత ప్రభుత్వం, సైన్యం ఈ అంశాన్ని చాలా లోతుగా చూడటం వల్లనే సంయమనంతో కూడిన ప్రతిచర్యకు దిగింది. పాక్ పౌరులే కాదు, పాక్ మిలటరీ స్థావరాలు సైతం తమ లక్ష్యం కాదంటూ ఉగ్రవాద శిబిరాలపై మాత్రమే దాడి జరిపింది. నెహ్రూ కాలం నాటి దౌత్య పరిణతి ఇప్పుడూ కొనసాగుతుండటం ముదావహం. అటు ఐక్యరాజ్య సమితిలో పాక్ ఒంటరి అయ్యింది, తన మిత్ర దేశం చైనా కూడా మౌనం వహించవలసి రావడం ఎవరు దోషో తేటతెల్లం చేసింది. కాబట్టే సౌదీ, దుబాయ్, అఫ్ఘాన్ లాంటి ముస్లిం దేశాలు పాక్‌ను తప్పుబట్టినయి. ఉగ్రదాడులను ప్రోత్సహించడం పాక్ మానుకోవడం ఒక్కటే సమస్యకు పరిష్కారం.

పేదరికం, నిరక్షరాస్యతలో తమ పౌరులను నిరంతరం ఉంచుతూ, వారి దుస్థితికి కారణం దాయాది భారత్ అని రెచ్చగొడుతూ పబ్బం గడుపుకొంటరు పాక్ పాలకులు, ముఖ్యంగా సైనికాధికారులు, నియంతలు! వారు మాత్రం లండన్‌లో విలాస జీవితం గడుపుతూ ఉంటరు. తమ పిల్లలకు పంజాబీ, ఉర్దూ భాషలు రానంత 'బ్రిటిషర్లు'గా వారిని పెంచుతరు.

సమాచార. సాంకేతిక విస్ఫోటనం తర్వాత, సామాజిక మాధ్యమాలు అందరికీ వేదికలైన సందర్భంలో మామూలు పాక్ పౌరులు కూడా ఆలోచనలో పడుతున్నరు. ఇండో-పాక్ హెరిటేజ్ క్లబ్ లాంటి ఫోరంలలో చాలా ఉపయోగకరమైన, లోతైన మేధోమథనం జరుగుతున్నది. ఇది మంచి పరిణామం. దశాబ్దంన్నర క్రితం ట్యునీషియాలో నియంతను 28 రోజుల్లో దించేసింది సామాజిక మాధ్యమ ప్రేరేపిత 'జాస్మిన్ విప్లవం'. బంగ్లాదేశ్, శ్రీలంకలో సైతం ప్రజాగ్రహానికి రాజసౌధాలు బూడిదైనయి. పాక్‌లో ఇలాంటి ప్రజా తిరుగుబాటు రావాల్సిందే. కొందరు భారత రాజకీయవాదులు కోరుకుంటున్నట్టు అది మన వల్ల సాధ్యం కాదు. కోడిగుడ్డు లోపలి నుంచి ఒత్తిడి వస్తే ప్రాణం పోసుకుంటుంది, బయటి ఒత్తిడికి చితికిపోతుంది. సమాచార. సాంకేతిక విస్ఫోటనం తర్వాత, సామాజిక మాధ్యమాలు అందరికీ వేదికలైన సందర్భంలో మామూలు పాక్ పౌరులు కూడా ఆలోచనలో పడుతున్నరు. ఇండో-పాక్ హెరిటేజ్ క్లబ్ లాంటి ఫోరంలలో చాలా ఉపయోగకరమైన, లోతైన మేధోమథనం జరుగుతున్నది. ఇది మంచి పరిణామం. 'గజ్వా-ఏ-హింద్' (భారతదేశ ఇస్లామీకరణ) అజెండాను తమ మదర్సాలలో పెంచి పోషిస్తున్నది పాక్. ఆ విషవాయువులను ఒక్క సామాన్య ప్రజలే కాదు అక్కడి మేధావులు, చదువుకున్నవాళ్లు కూడా నిరంతరం పీల్చుతూనే ఉంటరు. పహల్గాం, యూరి, చార్ధామ్ సహా కశ్మీర్ ఇతర ప్రాంతాల్లో దాడుల వెనుక ఉన్న మనస్తత్వం ఇదే. 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించి కేంద్ర రక్షణ శాఖ వెల్లడించిన విషయాలను మనం ఎలాంటి ప్రశ్నలు లేకుండా స్వీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. భావోద్వేగాలకు



లోనై సైన్యానికి ముప్పు కలిగే స్థాయిలో బాహటంగా, బాధ్యతారహితంగా సోషల్ మీడియాలో రాయవద్దని కూడా రక్షణ శాఖ ఆదేశాలు ఇచ్చింది. పూనకాలతో ఊగిపోయే మన వాట్సాప్ యూనివర్సిటీ బ్యాచ్‌లు ఇది గమనించాలి.

సశక్తమైన భారత్ ఈసారి త్రివిధ దళాలను మోహరించి ఉగ్రవాదాన్ని అష్టదిగ్బంధనం చేసింది. అత్యంత క్రూరుడైన మసూద్ అజహర్ కుటుంబం మొత్తం ప్రాణాలు కోల్పోయింది. కశ్మీర్ లోయలో ఎంతోమంది అమాయక ప్రజల ప్రాణాలు తీసిన కరుడుగట్టిన ఉగ్రవాది అజహర్. యునైటెడ్ నేషన్ 'కౌంటర్ రిటాలియేషన్'ను హక్కుగా అన్ని దేశాలకు వర్తింపజేసింది. ఈ హక్కును మనం ఉగ్రవాద శిబిరాలను పేల్చివేయడానికి వాడుతున్నం. ఒకటీ అరా మినహాయిస్తే ప్రపంచ దేశాలన్నీ సంఘీభావంగా ఉన్నయంటేనే మనం ఎంత బాధ్యతగా ఉన్నమన్నది తెలుస్తున్నది. కాబట్టే, చైనా కూడా మిన్నకుండిపోయింది.

కేంద్రప్రభుత్వం చెప్పినట్టు మన శత్రువు టెర్రరిజం మాత్రమే. తీవ్రవాదులు చదువు, విద్య, ఉపాధి, జీవితం పట్ల ఆశయాలు, ఏ లక్ష్యాలు లేని క్రూరమృగాలు. అందరి జీవితం మరణంతో ముగిస్తే జిహాదీల జీవితం మరణం తర్వాత స్వర్గంలో మొదలవుతుందనే భావజాలంలో కూరుకుపోయిన ఉగ్ర మనస్తత్వాలు చేస్తున్న విధ్వంస చర్యల మీద, వాళ్ల ధ్వంసరచన మీద మనం సమర్థంగా విజయం సాధిస్తున్నం. తీవ్రవాద సంస్థలు స్త్రీలు, పిల్లలను షీల్డ్‌లుగా వాడుకుంటూ, జనావాసాల్లో ఉంటూ, మన దేశం మీద విధ్వంసకర దాడులకు పాల్పడుతున్నరు. అయినా మనం సంయమనం కోల్పోలేదు. సామాన్య ప్రజలు, ప్రార్థనా మందిరాల జోలికి పోకుండా టెర్రరిస్టు క్యాంపుల మీదనే దాడులు జరిపినం. ఈ యుద్ధ నేపథ్యంలో అంతర్జాతీయ విషయాలూ చర్చించుకోవాలి. అగ్రరాజ్యమనే పేరు శాశ్వత పరచుకునే లక్ష్యంతో అమెరికా నిరంతరం యుద్ధాలు ఎగదోస్తూనే ఉంటుంది. వాళ్లు ఎవరికీ మిత్రులు కాదు. రష్యాను అడ్డుకోవడానికి పాకిస్థాన్‌ను ఆర్మీ బేస్‌గా చేసుకొని, వాళ్ల అవసరాల కోసం పాకిస్థాన్‌కు అణు సాంకేతికత, ఎఫ్-16 యుద్ధ విమానాలు ఇచ్చింది. ఈ విమానాల్లో సగం పనిచేయవు. వాటి సాంకేతిక లోపాల మెయింటెనెన్స్ కోసం అప్పుడప్పుడు అమెరికా డబ్బులు ఇస్తుంది. ఈ మధ్య కూడా 400 మిలియన్ డాలర్లు ఇచ్చింది. ఇంత డ బ్బు ఇవ్వడానికి ప్రధాన కారణం పాకిస్థాన్‌ను పావుగా వాడుకొని ఇరాన్ మీద దాడులు చేయడానికి. ఇది మొన్నటి హమాస్-ఇజ్రాయెల్ యుద్ధం వెనుక ఉన్న చీకటి కోణం.

పాకిస్థాన్‌కు సొంత తెగలను తెగనరకడం కొత్తేమీ కాదు. గతంలో జుల్ఫీకర్ అలీ భుట్టోను ఉరితీసిన జనరల్ హక్ తన ఆర్మీని సిరియా, పాలస్తీనా ప్రజలను ఊచకోత కోయడం కోసం, అగ్రరాజ్యం తరఫున పంపించాడు. ఇంతటి రక్తచరిత్ర కలిగిన ఆర్మీ, ఇంతటి నమ్మకద్రోహం చేసే సైనిక అధికారులు ఈ భూమండలం మీద ఎక్కడా లేరు. ఇదంతా ఎందుకు చెప్పవలసి వస్తున్నదంటే పాకిస్థాన్ మిలటరీ అధికారులకు స్వపర తేడాలేమీ లేవు. వారు తమ సొంత ప్రజలను కూడా శత్రువులుగా చూస్తారు. దేశ విభజన పంపకాల్లో 76 శాతం సారవంతమైన భూములు తీసుకున్న పాకిస్థాన్.. ఈ రోజు పాపిస్థాన్‌గా మారిపోయింది. మిగిలిన 24 శాతం భూమి తీసుకున్న భారత్ నేడు అన్ని రంగాల్లో మేటి శక్తిగా ఎదిగింది. వాళ్లు పంచనదుల్లో రక్తం ప్రవహింపజేస్తమని బెదిరిస్తరు. ఆ భూమిలో బంగారం పండించడానికి మనం హలం పడుతం.

శాస్త్రీయ విద్యకు దూరమవుతున్న ఆటవిక మూకలు ఒక భారతదేశానికే కాదు, ప్రపంచానికీ ప్రమాదకరమే. విద్యే మన శక్తి, విద్యే మన ఆయుధం. ఏ వనరులు సంపూర్ణంగా లేని మన దేశం ఈ రోజు పరిపూర్ణంగా అవతరించడానికి కారణం విద్య మాత్రమే. వ్యక్తులే కాదు, దేశాలూ గుర్తింపు రాహిత్యంతో బాధపడుతూ ఉంటయి. సోషల్ మీడియాలో కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు డొల్ల వాదనలతో నగుబాటు అవుతున్న చందాన కొన్ని దేశాలు కూడా తమ పూర్వపు అస్తిత్వాన్ని కోల్పోయి, కొత్త సాంస్కృతిక ఒరవడిలో తమ ఐడెంటిటీ క్రైసిస్‌ను బయటపెట్టుకుంటూ ఉంటయి. ఇందుకు పాకిస్థాన్ కన్నా గొప్ప ఉదాహరణ ఇంకొకటి లేదు. భారతదేశం నుంచి మతపరమైన వాదనతో విడిపోయిన పాకిస్థాన్ తన గుర్తింపును మొదట్లో అరబ్ దేశాలతో పోల్చుకుంది. వాళ్లు తన్ని తరిమేశారు. తరువాత కాలంలో మాది ఉజ్బెక్ అజర్‌బైజాన్, తుర్క్‌మెనిస్థాన్ లీగ్ అన్నది. పాకిస్థాన్ పంజాబీ నాయకులు తమ మూలాలు టర్కీలో ఉన్నాయని ఇంకో వాదన తెచ్చారు. ప్రస్తుతం టర్కీతో ఫిక్స్ అయిపోయారు. పాకిస్థాన్ పంజాబీ బ్యాచ్ పూర్తిగా పాకిస్థాన్ రాజకీయాలు, ఆర్మీని శాసిస్తాయి. పాకిస్థాన్ అనే నైసర్గిక స్వరూపంలో బలూచ్, ఫష్తూన్, సింధీలు మైనారిటీలు అయిపోయా రు. ఈ ఆటలో పాకిస్థాన్ క్రూర క్రీడలకు మిగ తా ప్రాంతాలు బలైపోతూనే ఉన్నయి. కాబట్టే ఈ తెగలు ఇప్పుడు పాకిస్థాన్ ఆర్మీకి చుక్కలు చూపిస్తున్నయి. స్వతంత్ర దేశాలుగా ప్రకటించుకుంటున్నయి. ఇందులో మనం ప్రధానంగా చర్చించుకోవాల్సింది టర్కీ, సౌదీ అరేబియా, పాకిస్థాన్, ఇరాన్ మధ్యలో జరుగుతున్న ఖలీఫా ఆధిప త్య పోరాటం. ఇస్లాం పుట్టింది సౌదీలో. మొదట్లో సౌదీ తన ఆధిపత్యం ప్రదర్శించుకున్నది. తర్వాత కాలంలో మతతత్వా న్ని పక్కనపెట్టి ఆధునికత వై పు నడిచారు. ఒకానొక సమయంలో పాకిస్థాన్ అరబ్ రిప్రజెంటేషన్ కోసం పాకులాడింది. ఇదే సమయంలో ఇస్లామిస్ట్ ఫండమెంటల్ రాడికలిస్ట్ అయిన ఎర్డోగన్ టర్కీలో అధికారం చేపట్టాడు. ఆర్థికంగా బలమైన టర్కీ పాకిస్థాన్‌కు కశ్మీరి విషయంలో మద్దతిస్తూ, తన ఆధిపత్యం చెలాయిస్తూ వచ్చింది. తన దాయాది అయిన సిరియాలోని షియా అల్ బషర్ ప్రభుత్వాన్ని కూల్చడంలో ప్రధాన పాత్ర వహించింది. ఇప్పటి పాకిస్థాన్ ఆర్థిక దుర్భర పరిస్థితికి ఇస్లామిస్ట్ ఖలీఫా అయ్యే కోరిక కూడా ఒకటి. భారీ భూ కంపంలో భారత సహాయం పొందిన టర్కీ లాంటి దేశానికి ఎలాంటి కృతజ్ఞత లేదు. ఎర్డోగన్ ప్రభుత్వానికి ఇస్లామిజం తప్పి స్తే ఇంకో ఆలోచన లేదు. అదే బాటలో పాకిస్థాన్ ఉన్నది. ఒక టెర్రరిస్ట్ నేషన్‌గా గుర్తింపు పొందిన పాక్ ఏనాటికైనా నాలుగు ముక్కలవడం ఖాయం!

ఇప్పటికైనా పాక్ కాస్త తెలివి తెచ్చుకొని ఉగ్రవాదాన్ని తరిమేయడంలో భారత్‌తో కలిసి పనిచేయాలి. లేదంటే ఎన్నటికైనా పాకిస్థాన్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదు. సంయమనంతో, బాధ్యతతో మెలగవలసిందిగా సాటి భారతీయులకు మా సవినయ విజ్ఞప్తి. సామాజిక మాధ్యమాల మూసోద్వేగాలలో కొట్టుకుపోవద్దు. సౌత్ ఏషియాలో మనమే అందరికీ ఆదర్శం. కుత్సిత కుల, మత రాజకీయాలకు దేశాన్ని బలి కానివ్వొద్దు. ఏయే కారణాలతో పాకిస్థాన్‌ను విమర్శిస్తున్నామో, మనమూ వారిలా మారొద్దు. చైతన్యవంతమైన, సాంస్కృతిక విలువల పరిపుష్టితో విలసిల్లుదాం.

# కశ్మీర్ వివాదం పాక్‌కు యమపాశం

యాభై మూడేండ్ల క్రితం పాకిస్థాన్ చిత్తుచిత్తుగా ఓడిన 1971 యుద్ధానికి, రెండు దాయాది దేశాల మధ్య ప్రస్తుత ఘర్షణకు తేడాలు అన్నీ ఇన్నీ కావు. ఇప్పుడు పూర్తిస్థాయి యుద్ధంగా రూపుదిద్దుకుంటున్న 2025 వేసవి పోరు మాదిరిగా అప్పటి యుద్ధం పూర్తిగా కశ్మీర్ వివాదం నుంచి రాజుకోలేదు. అందుకే దాన్ని చాలా మంది బంగ్లాదేశ్ యుద్ధం అంటారు. కానీ ప్రస్తుతం పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ మొదలుపెట్టిన దాడుల్లో పాకిస్థాన్ మూణ్ణాళ్లకే చతికిలబడే పరిస్థితి వచ్చింది. చేవలేక పోయినా దుర్మార్గపు ఎత్తుగడలకు పాల్పడి పాకిస్తాన్ ఈ దుస్థితిని తనంతట తానే ఆహ్వానించింది. కేవలం మతం ఆధారంగా, ఇంకా చెప్పాలంటే భారత ఉపఖండంలో మతాన్ని జాతిగా వర్ణించి, వాదించి పుట్టిన దుందుడుకు దేశం పాకిస్థాన్. తన ఉనికికి పునాదిగా ప్రకటించుకున్న మతానికి కూడా గౌరవం ఇవ్వకుండా తూర్పు పాకిస్థాన్ (తూర్పు బెంగాల్) లోని బెంగాలీ ముస్లింలపై భాషా వివక్షతో 'పశ్చిమ పాకిస్తాన్ నాయకత్వం' క్రూరంగా వ్యవహరించింది. ఫలితం పాక్ ఎడమ భుజం తూర్పు పాకిస్థాన్ లేదా తూర్పు బెంగాల్ పాకిస్థాన్ శరీరం నుంచి తెగిపోయి బంగ్లాదేశ్‌గా అవతరించింది. రెండు అగ్రరాజ్యాల కనుసన్నల్లో నడిచిన ప్రచ్ఛన్న యుద్ధ ప్రపంచంలో రెండు భారత ఉపఖండ దేశాల మధ్య చివరగా జరిగిందే 1971 యుద్ధం. పుట్టినప్పటి నుంచీ ప్రచ్ఛన్న యుద్ధాన్ని తనకు అనుకూలంగా మార్చుకున్న విఫల రాజ్యం పాకిస్థాన్. ఎవరి మాటా వినని 'రోగ్ స్టేట్'గా ప్రసిద్ధికెక్కింది ఈ సైనిక దేశం. మొదటి నుంచీ తన జనాభా నిష్పత్తికి అసమాన రీతిలో ఎక్కువ సైన్యాన్ని పెంచి పోషిస్తూ వస్తున్న పాక్‌లో దాని వల్ల సైన్యం, రాజకీయ నాయకులు, మతతత్వ శక్తులకే తప్ప ప్రజలకు ఎలాంటి మేలు జరగలేదనే వాస్తవం ప్రపంచానికి తెలుసు. 1971 యుద్ధం నాటికే భారత్ అన్ని రంగాల్లో ఆధిపత్యం ప్రదర్శించడంతో ఆ ఏడాది వేసవిలో కేవలం 13 రోజులకే పాకిస్థాన్ సైన్యం భారత సేనలకు లొంగిపోయింది. అయితే అప్పటి నుంచీ కేవలం సైనిక బలగంతో, ఒక అగ్రదేశం, కొన్ని ఆసియా, పాశ్చాత్య దేశాల తోడ్పాటుతో ఎలాగైనా పూర్తిస్థాయి యుద్ధం చేయకుండానే అడ్డదారుల్లో ఇండియాను నిరంతరం గాయాలతో బలహీనం చేయాలని, 1947, 1965 యుద్ధాల్లో ఓటములకు ప్రతీకారం తీర్చుకోవాలని పాక్ అనుసరిస్తున్న వ్యూహాలు ఇప్పటికీ అమలవుతూనే ఉన్నాయి. కొన్ని ధూర్త శక్తులకు పాక్ భూభాగంలో శిక్షణ ఇచ్చి, కశ్మీర్‌లో ఉగ్రవాద చర్యలకు పాల్పడడానికి అక్కడి సైనికప్రజా ప్రభుత్వాలు దశాబ్దాలుగా చేస్తున్న ప్రయత్నాల ఫలితమే ప్రస్తుత యుద్ధం. తన భూభాగంలో శిక్షణ పొందిన ఉగ్రవాదులతో పహల్గాం ఊచకోతలో 26 మందిని పొట్టనపెట్టుకున్న పాకిస్తాన్ ఆపరేషన్ సిందూర్‌తో విజయవంతంగా బుద్ధిచెప్పిన భారత సైనిక దళాలతో తల పడడానికి ప్రయత్నించడం దుస్సాహసం. దాదాపు 54 సంవత్సరాల తర్వాత జరుగుతున్న తాజా పూర్తిస్థాయి యుద్ధంలో పాకిస్థాన్ ఎవరూ ఊహించని విధంగా అన్నిచోట్లా ఓటములను, ఎదురుదెబ్బలను ఎదుర్కొంటున్నది. ఈ ఐదున్నర దశాబ్దాల్లో రక్షణపరంగా ఇండి యా తన వైమానిక దళం సహా యావత్తు రక్షణ వ్యవస్థను, సైనిక పాటవాన్ని ఎన్నో రెట్లు పెంచుకుందని గత మూడు రోజులుగా సాగుతున్న పోరాటం రుజువు చేస్తున్నది. కొద్ది రోజుల్లోనే భారత సేనలకు తిరుగులేని విజయాలు సొంతమవ్వడంతో ఎక్కడ చూసినా 'భారత ఎయిర్ డిఫెన్స్ సిస్టం' గురించే చర్చ జరుగుతోంది. కొన్నేళ్ల క్రితం దేశవ్యాప్తంగా భారీ వరదలు, కోలుకోలేని ఆర్థిక సంక్షోభం ఫలితంగా పాక్ ప్రజలు కనీసం గోధుమ పిండి, పాలు కొనుగోలు చేయలేని స్థితికి చేరుకున్నారు. దశాబ్దాల రాజకీయ అస్థిరత అలాగే కొనసాగుతోంది. చాలాకాలంగా బద్ధ శత్రువులైన పాకిస్థాన్ ముస్లింలీగ్, పాకిస్తాన్ పీపుల్స్ పార్టీలతో 2024 మార్చిలో ఏర్పడిన సంకీర్ణ సర్కారు ఇస్లామాబాద్‌లో కొలువుతీరిన అత్యంత బలహీన ప్రభుత్వం.

సూర్య
సోమవారం 12 మే 2025

# ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయం..వెస్టర్న్ సిడ్నీ విశ్వ విద్యాలయం లు కలసి నూతన సంయుక్త వ్యవసాయ విద్యా కోర్సులు





**రాజేంద్రనగర్,మే11(సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రెగ్యులర్ గా ఉన్న బీఎస్సీ (అగ్రికల్చర్) కమ్యూనిటీ సైన్స్,ఫుడ్ సైన్స్ టెక్నాలజీ, అగ్రికల్చర్ ఇంజనీరింగ్ కోర్సులకి అదనంగా 2025- 26 విద్యా సంవత్సరం నుంచి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఆస్ట్రేలియాలోని వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయం(డబ్ల్యుఎస్‌యు)తో కలసి నాలుగు సంవత్సరాల బిఎస్సి వ్యవసాయ డిగ్రీ కోర్సు ప్రారంభించనుంది.విద్యార్థులు నాలుగు సంవత్సరాల కోర్సు వ్యవధిలో మూడు సంవత్సరాలు పీజేటీఏయూలోనూ,ఒక ఏడాది వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయంలోనూ విద్య అభ్యసిస్తారు. తద్వారా రెండు విశ్వవిద్యాలయాల్లోనూ విద్యనభ్యసించే అవకాశం విద్యార్థులకి కలుగుతుంది.అదే విధంగా విద్యార్థులు ఎంఎస్సీ కూడా చదవాలని భావిస్తే మరో ఏడాది వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయం (డబ్ల్యుఎస్‌యు)లో చదువవలసి ఉంటుంది. తద్వారా బిఎస్సి డిగ్రీ పీజేటీఏయూ నుంచి ఎంఎస్సీ డిగ్రీ వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయం నుంచి పొందే అవకాశం ఉంటుంది.ఒకవేళ ఎవరైనా విద్యార్థులు పీజీ తర్వాత కూడా వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయంలో పీహెచ్ డీ కూడా చేయదలచుకుంటే ఎటువంటి రుసుములు లేకుండా స్కాలర్ షిప్ సాయంతో పీహెచ్ డీ పూర్తి చేయవచ్చు.ఈ అంశాలపై రెండు విశ్వవిద్యాలయాల మధ్య ఒప్పందం కుదిరే ప్రక్రియ తుది దశలో ఉందని పీజేటీయఏయూ ఉపకులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య తెలిపారు.ఈ వెస్టర్న్ సిడ్నీ విశ్వవిద్యాలయం అందించే అన్ని వ్యవసాయ కోర్సులకి భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసిఏఆర్) గుర్తింపు ఉందని జానయ్య పేర్కొన్నారు.ఈ మేరకు ఐసిఏఆర్,డబ్ల్యుఎస్‌యు,ల మధ్య గత సంవత్సరం ఒక ఒప్పందం కూడా కుదిరిందని జానయ్య వివరించారు.ఈ ప్రత్యేక కోర్సుల ప్రవేశాల కోసం త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు జానయ్య తెలిపారు.

**ఈఏపీసెట్ ర్యాంకర్లకి అభినందనలు-జానయ్యలి**

ఈరోజు విడుదల చేసిన ఈఏపీసెట్-2025 ఫలితాలలో పాస్ అయి ర్యాంకులు సాధించిన వారికి జానయ్య అభినందనలు తెలిపారు. పీజేటీఏయూలో రెగ్యులర్,ప్రత్యేక కోటా సీట్లని పెంచడంతో పాటు, ఫీజులు కూడా తగ్గించామని జానయ్య వివరించారు. కొత్త కళాశాలలు కూడా రానున్నాయన్నారు.ఈ కోర్సుల్లో ప్రవేశాల కోసం అదే విధంగా ఎన్ఆర్ఐ కోటా ప్రవేశాల కోసం ఈ వారంలోనే నోటిఫికేషన్ రానుందని జానయ్య ప్రకటించారు.

**-విద్యార్థులు,తల్లితండ్రులకి జాగ్రత్తలు..**

రాష్ట్రంలో ఐసిఏఆర్ గుర్తింపు,అనుమతి లేని చాలా ప్రయివేటు సంస్థలు బిఎస్సి కోర్సులలో ప్రవేశాల కోసం నోటిఫికేషన్ లు ఇస్తున్నాయని వాటి పట్ల విద్యార్థులు,తల్లితండ్రులు అప్రమత్తంగా ఉండాలని జానయ్య సూచించారు.రాష్ట్రంలో బిఎస్సి (అగ్రికల్చర్) విద్య కోర్సు అందించేందుకు ఐసిఏఆర్ గుర్తింపు,అనుమతి ఒక్క పీజేటీఏయూకి మాత్రమే ఉన్నాయని విద్యార్థులు,వారి తల్లితండ్రులు గుర్తించాలని ఉప కులపతి ఆల్దాస్ జానయ్య వివరించారు.

## మే15 నుంచి 27వ తేదీ వరకు సరస్వతీ పుష్కరాలు..

గున్నాల రాంగారెడ్డి




**మెహిదీపట్నం,మే11(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్రంలో అంతర్వాహినిగా ప్రవహించే సరస్వతీ నదికి పన్నెండేళ్లకోసారి జరిగే నదీ పుష్కరాలు త్వరలో జరగనున్నాయని కార్వాన్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గున్నాల రాంగారెడ్డి తేలిపారు.ఈసందర్భంగా గున్నాల రాంగారెడ్డి మాట్లాడుతూ...జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వర క్షేత్రంలో మే15 నుంచి 27వ తేదీ వరకు 12 రోజుల పాట్టు సరస్వతీ పుష్కరాలు జరగనున్నాయని,తెలంగాణలో ఇక్కడ మాత్రమే సరస్వతీ పుష్కరాలు ఉండనున్నాయని తెలిపారు.ఈ పుష్కరాలు తెలంగాణలో జరగనుండడంతో తెలంగాణ నుండి కాక దేశంలోని పలు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తరలిరానున్నారని,సరస్వతి పుష్కర ఉత్సవాలు ప్రశాంత వాతవరణంలో విజయవంతం చేద్దామని గున్నాల రాంగారెడ్డి అన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..




**నిజాంపేట,మే11(సూర్యరేఖ)** మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవన్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999-2000 బ్యాచ్ కు సంబంధించి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళ కార్యక్రమాన్ని చేపట్టారు. ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులందరూ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...25 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులం ఒకే వేదికపై కలుసుకోవడం సంతోషంగా ఉందని,విద్యార్థి దశలో ఉన్నప్పుడు వారు చేసిన తీపి జ్ఞాపకాలను మరోసారి నెమరు నెమరు వేసుకున్నారు.అనంతరం ఉపాధ్యాయులను సన్మానించి వారికి మెమెంటోస్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు చారి, ఉపాధ్యాయులు రమేష్,మధు,జనార్దన్ రెడ్డి, సతీష్ సత్యనారాయణరెడ్డి పూర్వ విద్యార్థులు జిపి స్వామి,భాస్కర్ రెడ్డి,సామల మహేష్,నిలేష్ నాగరాజు దేవేందర్ ప్రకాష్,రాజకుమార్,అబ్దుల్ పాషా,సబ్బని మహేష్ శ్రీనివాస్ వినోద్

# శ్రీనగర్ కాలనీలో ఘనంగా మాతృదినోత్సవం






**ఉప్పల్,మే11(సూర్యరేఖ)** అంతర్జాతీయ మాతృదినోత్సవ సందర్భంగా ఆదివారం రామంతపూర్ శ్రీనగర్ కాలనీలో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంఏ జలీల్ పాషా ఆధ్వర్యంలో మాతృ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కాలనీలోని వయోవృద్ధులైన మహిళలను సత్కరించి కేక్ కట్ చేయించు అమ్మకు ప్రేమ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు సువర్ణ,విజయలక్ష్మి స్వప్న పద్మ శ్వేత,విజయలక్ష్మి, మౌనిక,లాస్య తదితరులను ఎంఏ జలీల్ పాషా ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా జలీల్ పాషా మాట్లాడుతూ...మాతృ దినోత్సవం కేవలం సంవత్సరంలో ఒక రోజు మాత్రమే కాదని,ప్రతి రోజు జరుపుకోవాల్సిన పండుగ అని తెలిపారు.ప్రతి ఒక్కరికి అమ్మ లేనిదే జీవితం లేదని,అమ్మలను గౌరవించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపా. వయోభారం పడిన వారిని ఆదరించి గౌరవించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రబ్బానీ భాయ్ రఫీక్ భాయ్ సంతోష్, అంజయ్య మల్లేష్ నర్సింహా వినోద్ గణేష్, జంగయ్య జంగారెడ్డి సాయి మల్లేష్ అడవయ్య, యాది అరుణ్ విజయ్ కరుణాకర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# చల్మెడలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మెదక్ ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి,రాచకొండ అడిషనల్ ఎస్పీ నంద్యాల నరసింహారెడ్డి,లు

**నిజాంపేట,మే11(సూర్యరేఖ)** మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో ఆర్ఎంపి,పి.ఎం.పి,బిగ్ టీవీ,శ్రీకార హాస్పిటల్ కొంపల్లి వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని ఆదివారం జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి,రాచకొండ అడిషనల్ ఎస్పీ నంద్యాల నరసింహారెడ్డి,లు ముఖ్య అతిథులుగా హాజరై ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఆరోగ్యం కంటే మించింది ఏమీ లేదని,పల్లెలలో నిరుపేద ప్రజలకు కార్పొరేట్ వైద్య అందించడం గొప్ప విషయం అన్నారు.సొంత గ్రామ ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందించాలనే కృత నిశ్చయంతో ఉన్న రాచకొండ అడిషనల్ ఎస్పీ నంద్యాల నరసింహారెడ్డి,ని ఆయన అభినందించారు.కన్న ఊరుకు,కన్నతల్లికి సాయం చేయాలనే ఆలోచన రావడం గొప్ప విషయమని అన్నారు.ఇట్టి కార్యక్రమాన్ని ముందుండి ఆర్ఎంపి,పిఎంపి,బిగ్ టీవీ,శ్రీకార హాస్పిటల్ కొంపల్లి యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎస్ఐ,లు సృజన,నారాయణ,ఏఎస్ఐ జైపాల్ రెడ్డి,గ్రామస్తులు ముత్యం రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ అక్క పల్లి రామ్ రెడ్డి,బాజా రమేష్ శ్రీకర హాస్పిటల్ జనరల్ మేనేజర్ రవికుమార్,డిఎంఓ లతా తేజ ఆర్ఎంపీపీల అధ్యక్షులు బైరవరెడ్డి, బాలరాజ్,శేఖర్,రాజు,కిషన్, అంజిరెడ్డి కిషన్,తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఆర్ కె ప్రాపర్టీస్ కార్యాలయాన్ని ప్రారంభించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నేర్దం భాస్కర్ గౌడ్





**హైదరాబాద్,మే11(సూర్యరేఖ)**బోడుప్పల్ రాజశేఖర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఆర్ కె ప్రాపర్టీస్ కార్యాలయాన్ని ఆదివారం బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి, తెలంగాణ ఉద్యమ నాయకులు నేర్దం భాస్కర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా నేర్దం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ... యువత అన్ని రంగాలలో రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు. స్వయం ఉపాధి పథకాలను ఎంచుకొని పదిమందికి ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా ఈరెల్లి రవీందర్ రెడ్డి,పున్నం రాజు,శ్రీనివాస్ చారి, మౌలాలి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ కె ప్రాపర్టీస్ వ్యవస్థ ప్రతినిధులు కేశవులు శ్రీనివాస్ యాదవ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ సమావేశ వేదికను ప్రారంభించిన గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్





**ఉప్పల్,మే11(సూర్యరేఖ)** ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ ఎస్సీ కాలనీలోని బస్తీ వాసుల కోరికమేరకు గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ బస్తీ సమావేశ వేదికను ఏర్పాటు చేయించడం జరిగింది. ఈ సందర్భంగా మల్లాపూర్ కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు యెదల మనోహర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి నెమలి అనిల్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తమ సమస్యలకై అనునిత్యం తమ వెంట ఉంటున్న నెమలి అనిల్ కుమార్ కి బస్తీ వాసులు,మహిళలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు అసోసియేషన్ యువకులు,తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ కేఎల్ రెడ్డినగర్ రోడ్డు నిర్మాణ పనులకు రూ.64 లక్షల నిధులు మంజూరు

## నిధులు మంజూరు చేయించిన పరమేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు..

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం





**ఉప్పల్,మే11 (సూర్యరేఖ)** మల్లాపూర్ 5వ డివిజన్ లో కేఎల్ రెడ్డినగర్ కాలనీ లో రోడ్లు అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీవాసులు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి ఆశ్రయించి తమ పరిస్థితిని తెలియజేశారు. ముఖ్యమంత్రి సంబంధిత అధికారుల దృష్టికి పరమేశ్వర్ రెడ్డి తీసుకెళ్లి రూ. 64 లక్షల రూపాయలు మంజూరు చేయించారు. కేటాయించినందుకు మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దంతూరి రాజుగౌడ్,మక్తల బాలరాజ్, సురేష్ ఫాసూదుదిన్,నాథులల్ శ్రీనివాస్,సోనీ శ్రీనివాస్ అక్బర్,జయంత్,నరేందర్,వినేష్ యాదవ్ గణేష్ వినేయ్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఐకెపి కొనుగోలు సెంటర్ లో మోసం..

### నిర్వాహకులు నిలదీస్తున్న గ్రామ రైతులు



**నిజాంపేట,మే11(సూర్యరేఖ)** మండల పరిధిలోని బచ్చురాజుపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో ఆదివారం బస్తాకు కిలోన్నర వరకు ధాన్యం దోపిడి గురైందని గ్రామ ప్రజలు ఆరోపించారు. గ్రామానికి చెందిన దుర్గోల లింగం 30 బస్తాలలో ధాన్యం తూకం వేస్తున్న క్రమంలో అనుమానం రాగా తిరిగి తూకం వేయుమని కోరడంతో ఒక బస్తాకు కిలోన్నర వరకు వ్యత్యాసం వచ్చింది. ఇలా మోసం జరగడం ఏంటని నిర్వాహకులను నిలదీశారు. కొనుగోలు సెంటర్లపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని రైతులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు నరేందర్ నాయక్,రాజు చిమ్మనమైన పోచయ్య,గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన భాజాపా నాయకులు..



**మెహిదీపట్నం,మే11(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ జియాగూడ డివిజన్ ఉపాధ్యక్షులు సోమనాథ్ యాదవ్ సహోదరుడు చి.కాశీనాథ్ యాదవ్ వివాహం చి.దివ్యతో మహేంద్ర ఎలైట్,స్వాగత్ గ్రాండ్ లో జరిగిన వేడుకల్లో డివిజన్ అధ్యక్షులు జగదీష్ యాదవ్,బచు బాస్కర్, లు హాజరై ఆశీర్వదించారు.

## వీడీసీసీ రోడ్ల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్..





**మెహిదీపట్నం,మే11(సూర్యరేఖ)** కార్వాన్ నియోజకవర్గం లంగర్ హౌజ్ డివిజన్ పరిధిలో కొనసాగుతున్న వీడీసీసీ రోడ్ల నిర్మాణ పనులను ఏఐఎంఐఎం పార్టీ కార్వాన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ పరిశీలించారు. కార్వాన్ నియోజకవర్గం పరిధిలోని డిఫెన్స్ కాలనీ,హషీమ్ నగర్ పరిసర ప్రాంతాలను సందర్శించి రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. తమ కాలనీల్లో అభివృద్ధి పనులకు గాను ఏఐఎంఐఎం నాయకత్వానికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు కార్పొరేటర్ మహమ్మద్ నసీరుద్దీన్, వాజ్జిఉజ్జామ,హరూన్ ఫర్హాన్,ఎఐఎంఐఎం ప్రైమరీ యూనిట్ అద్యక్షులు క్రియాశీల సభ్యులు, తధితరులు పాల్గొన్నారు.

# జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్య మిశ్రాను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి






**ఉప్పల్,మే 11(సూర్యరేఖ)** ఎన్నో యేండ్ల నుండి చర్లపల్లి డివిజన్ లోని కాలనీలకు రెడ్డికాలనీ భగవాన్ కాలనీ,కృష్ణ నగర్,ఎంఆర్ఆర్ కాలనీ నుండి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ లేక,నీరు బయటికి పోలేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జైల్ కి వెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన జైళ్లశాఖ డైరెక్టర్ జనరల్‌గా సౌమ్య మిశ్రా అక్కడికి వెళ్లి సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.వారం రోజుల క్రితం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో హెూంశాఖ ప్రత్యేక కార్యదర్శి రవి గుప్తని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలవగా వెంటనే సౌమ్యమిశ్రాకి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ నాయకులు డప్పు గిరి బాబు, నేమూరీ మహేష్ గౌడ్,ఎంకిర్యాల నర్సింహా ఆనంద్ రాజు గౌడ్,పర్శు రామ్ సాయిబాబా కాలనీ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త చట్టాలపై అవగాహన అవసరం






**న్యాయవాదులకు శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయం..**
**ముగిసిన రాష్ట్ర తరగతులు**
**జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీరయ్య**

**బెల్లంపల్లి,మే11(సూర్యరేఖ)** కొత్త చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని మంచిర్యాల జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీరయ్య అన్నారు. ఇండియా లాయర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంచిర్యాలలోని సుచిత్ర ఇన్ హెూటల్లో రాష్ట్ర స్థాయి వృత్తి నైపుణ్య శిక్షణా ముగింపు తరగతులకు తరగతులకు ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి వీరయ్య హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ.. నూతన చట్టాలపై అవగాహన కలిగించేందుకు ఇలాంటి శిక్షణ తరగతులను నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ప్రతి న్యాయవాదికి క్రమ శిక్షణ ముఖ్యం అన్నారు.చట్టాలపై అవగాహన లేకుండా వృత్తిలో విజయం సాధించలేరని తెలిపారు. సామాజిక బాధ్యతతో న్యాయవాదులు కక్షిదారులకు న్యాయం చేయాలని అన్నారు.ఈ తరగతుల ముగింపు కార్యక్రమానికి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు,బార్ కౌన్సిల్ సభ్యులు కొల్లి సత్యనారాయణ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తరగతులు నిర్వహణకు సహకరించిన బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్, న్యాయవాది రాజేష్ గౌడ్,సహకరించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐలు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్థసారథి,రాష్ట్ర కమిటీ సభ్యులు కొయ్యల ఏమాజి,జాడి తిరుపతి,రాష్ట్ర కార్యదర్శి శైలజ, మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జగన్, సీనియర్ న్యాయవాదులు చిట్ల రమేష్ మల్లారెడ్డి, రాజేష్ గౌడ్,రవీందర్ రావు గంగయ్య దత్తాత్రేయ, శిల్ప,వివిధ జిల్లాల న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ పరీక్ష ఫీజు చెల్లించాలి

**2,4,6 సెమిస్టర్ల విద్యార్థులకు ఈనెల 31వ తేదీ వరకు అవకాశం..**
**మొదటి సెమిస్టర్ ఫీజు కట్టని వారు కూడా రెండవ సెమిస్టర్ ఫీజు కట్టుకోవచ్చు..**
**డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్**




**బెల్లంపల్లి,మే11(సూర్యరేఖ)** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో డిగ్రీ చదువుతున్న 2,4,6 సెమిస్టర్ల విద్యార్థిని విద్యార్థులు పరీక్ష ఫీజును ఈ నెల 31వ తేదీలోపు చెల్లించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్,స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎన్.ఏకాంబరం,లు తెలిపారు. 6వ సెమిస్టర్ పరీక్షలు జూన్ 20 నుంచి 25వ తేదీ వరకు,4వ సెమిస్టర్ పరీక్షలు 26 నుంచి జూలై 2వ తేదీ వరకు,2వ సెమిస్టర్ పరీక్షలు జూలై 4 నుంచి 10వ తేదీ వరకు ఉంటాయని పేర్కొన్నారు. అంతేకాకుండా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ ఫీజు కట్టని వారు పరీక్షలు,రాయని వారు కూడా రెండవ సెమిస్టర్ కు సంబంధించిన ఫీజు కట్టుకోవచ్చని పేర్కొన్నారు. కావున విద్యార్థులపై విషయాన్ని గమనించి ఫీజును ఆన్లైన్లో ఇంటర్నెట్ సెంటర్ ద్వారా,మీ సేవ సెంటర్ ద్వారా చెల్లించాలని సూచించారు.ఇతర వివరాలకు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని కోరారు.

## ఉప్పల్ శిల్పారామంలో అలరించిన ప్రదర్శనలు..



**ఉప్పల్,మే11(సూర్యరేఖ)** ఉప్పల్ మినీ శిల్పారామంలో మాతృదినోత్సవం సందర్భంగా సైని నృత్యాలయా గురువు నేహా సింగ్ మాతృదినోత్సవం సందర్భంగా "వాత్సల్య యాత్ర"ది జర్నీ అఫ్ ఆన్స్పోకెన్ లవ్ థేమటిక్ ప్రెసెంటేషన్ ని ప్రదర్శించి మెప్పించారు.పాల్గొన్న కళాకారులూ నేహా సింగ్,శృతికిరణ్,అనన్య,స్వీకృతి,జోషిత హిరణ్మయి లోహిత మహతి హంసిని విశాఖ, మయూఖ,శ్రీనిధి,శృతి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## నెహ్రూనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా ముత్తినేని జగదీష్ ఎన్నిక



**ఉప్పల్,మే11(సూర్యరేఖ)** రామంతపూర్ నెహ్రూనగర్ సంక్షేమ సంఘానికి ఆదివారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా ముత్తినేని జగదీష్ గెలుపొందారు.జగదీష్ కు 22 ఓట్లు రాగా ఆయనపై పోటీ చేసిన నరసింహ కు 14 ఓట్లు పోలయ్యాయి.నెహ్రూనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షునిగా ఎన్నికైన జగదీష్ బిజెపిలో జిల్లా రాష్ట్రస్థాయి పదవులు నిర్వహించారు. జగదీష్ ప్రస్తుతం సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడుగా ఉన్నారు. సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శిగా ఇంద్రసేన పతి,కోశాధికారిగా గాజుల సురేష్,ను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో వెంకటేష్,సురేష్, అశోక్,ఉప్పలయ్య,కొట్టాల బాలరాజ్,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.


## పుల్వామా దాడి మా పనే పాక్..పాక్ వక్రబుద్ధి బయటపడ్డది

**గుర్రం శివశంకర్**



**మెహిదీపట్నం,మే11 (సూర్యరేఖ)** ఇండియా-పాక్ ఉద్రిక్తతల నడుమ పాకిస్తాన్ సైనిక అధికారి చేసిన ప్రకటన సంచలనంగా మారిందని పాకిస్తాన్ ఎయిర్ వైస్ మార్షల్ ప్రెస్ మీట్ లో భాగంగా పుల్వామా దాడి వ్యూహాత్మక ప్రతిభ అని అభివర్ణించడంతో పాక్ బుద్ధి ఏంటో స్పష్టంగా అర్థం అవుతోందని భారతీయ జనతా పార్టీ జియాగూడ డివిజన్ ఓబిసి మోర్చా మాజీ ప్రధాన కార్యదర్శి గుర్రం శివశంకర్ పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో శివశంకర్ మాట్లాడుతూ పాక్ వక్రబుద్ధి మరోసారి బయటపడ్డదని అన్నారు. పుల్వామాతో పాటు ఇటీవలి పహల్గామ్ ఉగ్రదాడిలో కూడా పాక్ పాత్ర ఉందనే అనుమానాలను నిజం చేసేలా ఉన్నాయని తెలిపారు.ఈ ప్రకటనతో పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తోందని,అంతర్జాతీయ సమాజం ముందు బట్ట బయలైందన్నారు.ప్రస్తుత సమయంలో ప్రజలందరూ భారత ప్రభుత్వానికి అండగా నిలవాలని,అదేవిధంగా అంతర్గతంగా ఉన్న దేశ విచ్చిన్నకర శక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.సోషల్ మీడియాలో వస్తున్న అపోహలను నమ్మవద్దని,దేశ శ్రేయస్సు కోసం పాటుపడుతున్న ప్రధాని మోడీకి మనం అండగా ఉండాలన్నారు.బుద్ధి మారని పాకిస్తాన్ కు మన దేశ సైన్యం సమర్ధవంతంగా తగిన జవాబు ఇస్తుందని గుర్రం శివశంకర్ అన్నారు.

# అనుమతి లేకుండా ఇష్టానుసారంగా బోర్లు వేస్తే కఠిన చర్యలు తప్పవు



ఉప్పల్ తాహసిల్దార్ టి.వాణిరెడ్డి



**ఉప్పల్,మే11 (సూర్యరేఖ)** మీరు కొత్త బోర్ వేస్తున్నారా..?అయితే తాహసిల్దార్ అనుమతి తప్పక తీసుకోవాల్సిందే..ఒకవేళ అనుమతి లేకుండా ఇష్టానుసారంగా బోర్లు వేస్తే కఠిన చర్యలు తప్పవని ఉప్పల్ తాహసిల్దార్ టి.వాణిరెడ్డి అన్నారు ఎందుకంటే వాల్టా చట్టం అమలుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది.ఈ సందర్భంగా ఉప్పల్ తాహసిల్దార్ వాణి రెడ్డి మాట్లాడుతూ. ఉప్పల్ మండల పరిధిలోని తాహసిల్దార్ అనుమతి లేకుండా బోర్లు వేయడానికి వీలు లేదని అన్నారు. అనుమతి లేకుండా బోర్లు వేసిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఉప్పల్ తాహసిల్దార్ టి.వాణిరెడ్డి మండల ప్రజలకు తెలిపారు.ఆదివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉప్పల్ భగయత్ లోని అనుమతి లేకుండా బోరు వేస్తున్న బోర్లను ఉప్పల్ తాహసిల్దార్ టి.వాణిరెడ్డి, డిప్యూటీ తాహసిల్దార్ సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ఉప్పల్ ఆర్.ఐ సామ్సన్ పాల్, జూనియర్ అసిస్టెంట్ వెంకన్నలు సీజ్ చేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతి తీసుకొని బోర్ వేసుకోవాలని వారు సూచించారు.అనుమతి లేకుండా బోర్ వేస్తే కఠిన చర్యలు తప్పవు అని వారు హెచ్చరించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణకు తహశీల్దార్ కార్యాలయం కీలకంగా వ్యవహరిస్తోంది.ఉప్పల్ మండల పరిధిలోని అక్రమ బోర్లు తవ్వకాలను గుర్తించి,వాటిని ఆపడం ద్వారా అధికార యంత్రాంగం ప్రజా వనరులను కాపాడుతోంది.తహశీల్దార్ ఆధ్వర్యంలో జరిగిన ఆకస్మిక తనిఖీల్లో అనుమతులేకుండా వేసిన బోర్లు బయట పడిన వెంటనే చర్యలు తీసుకో వడం గమనార్హం. సంబంధిత యంత్రాంగాలతో సమన్వయంతో స్పందించి,వెంటనే బోరు తవ్వకాన్ని ఆపించి భూమిని ప్రభుత్వ అధీనంలోకి తీసుకోవడం ద్వారా తహశీల్దార్ ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్నారు.ప్రజల ఆరోగ్య భద్రతకే కాదు భవిష్యత్తులో నీటి వనరుల పరిరక్షణకూ ఈ చర్యలు మేలుగా నిలుస్తాయని స్థానికులు అభిప్రా యపడుతున్నారు. ప్రభుత్వం మార్గదర్శకాలను పాటిస్తూ పని చేస్తున్న తహశీల్దార్‌కు పలువురు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అభ్యర్థనలపై శ్రద్ధ చూపుతూ, సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపుతున్న తహశీల్దార్ సేవలపై ప్రజల్లో నమ్మకం పెరిగింది.

# మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ తరపున స్నేహపూర్వక క్రీడ



**మణికొండ,మే11(సూర్యరేఖ)** మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ తరపున ఎన్నో క్రీడల్లో పాల్గొని అనేక విజయాలను సాధించడం జరుగుతుందని అసోసియేషన్ ప్రధాన సలహాదారు అందె లక్ష్మణ్ రావు అన్నారు. ఆదివారం అల్కాపుర్ లోని జయశంకర్ పార్కు గ్రౌండులో సంస్థ ప్రధాన సలహాదారుడు అందె లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో సంస్థ ప్రస్తుత అధ్యక్షుడు గోల్డ్మెడలిస్ట్ రాంమోహన రావు,మాజీ అధ్యక్షుడు ఆనంద్ రావుల సహకారంలో స్నేహపూర్వక బాల్ బ్యాడ్మింటన్ ఆట జరిగిందని అందులో మణికొండ ఆటగాళ్లు శ్రీనివాస్ రావు రమేష్,రామిరెడ్డి,మాధవ్ రెడ్డి,శ్రీకృష్ణ సీతారామరాజు,దేవేందర్ రెడ్డిలు పాల్గొన్నారు. పరిగి తరపున శ్రీశైలం,హరిలాల్ కిష్టయ్య శంకర్,జె.శ్రీశైలం తదితరులు పాల్గొని మూడు ఆటలు ఆడారు.మొదట మణికొండ వారు తరువాత పరిగి వారు గెలుపొందగా మూడవ మ్యాచ్ మణికొండ వారు కైవసం చేసుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు అసోసియేషన్ కృషిచేస్తుందని వివరించారు.అనంతరం ఇటివల కేరళలో పాన్ ఇండియా మాస్టర్స్ ఆధ్వర్యంలో జరిగిన 4వ నేషనల్ వెయిట్ లిఫ్టింగ్,పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ 2025 పోటీలలో పాల్గొని నాలుగు బంగారు పతకాలను సాధించారు. మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.రామ్మోహనరావును సంస్థ సభ్యులందరూ అభినందించి సన్మానించారు.



# ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మిస్ వరల్డ్ వీక్షించే అవకాశం కల్పించిన ప్రభుత్వం







**బెల్లంపల్లి,మే11(సూర్యరేఖ)** తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ సొసైటీలలో విద్యాభ్యాసం చేసి ఉత్తమ మార్కులతో ఉత్తీర్ణత సాధించి,ప్రతిభ కనబర్చిన 30 మంది విద్యార్థులకు గచ్చిబౌలిలో మిస్ వరల్డ్" పోటీలు వీక్షించే అవకాశాన్ని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది.ఇందులో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ప్రీమియర్ కాలేజీ సీఓఈటిజిఎస్ డబ్ల్యూఈఐఎస్.సి ఓస్ఈ షేక్ పేట్ లో విద్యాభ్యాసం చేస్తున్న ప్రథమ్ పాండేకు అవకాశం లభించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

## త్రుటిలో తప్పిన పెను ప్రమాదం..



**నిజాంపేట,మే11(సూర్యరేఖ)**మండల కేంద్రంలోని బాట పోచమ్మ ఆలయ సమీపంలో ఆదివారం టీఎస్ 15 యుబి 1774 గల ఆటో రాయిలాపూర్ నుండి నిజాంపేటకు వస్తున్న గ్రామంలో అదువుతప్పి ఆటో బోల్తాపడింది.ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ కు గాయాలు కావడంతో ఘటన స్థలానికి జైపాల్ రెడ్డి తోటి సిబ్బందితో చేరుకొని గాయలైన వ్యక్తిని 108 అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## మిస్ వరల్డ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్



**బెల్లంపల్లి,మే11(సూర్యరేఖ)** గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ పాల్గొన్నారు.మిస్ వరల్డ్ పోటీలు రాష్ట్రంలో జరగడం చాలా సంతోషకరమైన విషయమని,మరిన్ని అంతర్జాతీయ పోటీలకు తెలంగాణ వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. ఆయనతో రాష్ట్ర ఆర్యవైశ్య తెలంగాణ రాష్ట్ర ఛైర్ పర్సన్ కాల్వ సుజాత గుప్తా,టీపీసీసీ ప్రోటోకాల్ ఛైర్మన్ వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## కల్కి భగవతి భగవానుల ఆలయంలో శ్రీశక్తి వరం కార్యక్రమం..

**మహిళలకు మార్గ నిర్దేశం చేసిన శ్రీప్రణయ దాసాజీ**



**కామారెడ్డి,మే11(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ పరంజ్యోతి కల్కి భగవతి భగవానుల ఆలయంలో ఆదివారం మహిళల కోసం ప్రత్యేకంగా స్త్రీ శక్తి వరం అనే కార్యక్రమాన్ని శ్రీ ప్రణయ దాసాజీ నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం సందర్భంగా శ్రీ ప్రణయ దాసాజీ మార్గ నిర్దేశనం చేస్తూ.,మహిళలలో దాగి ఉన్న శక్తిని జాగ్రత్తపరిచి మహిళలకు ఆరోగ్యం ఐశ్వర్యం బాంధవ్యాలకు సఖ్యత సౌభాగ్యం సవాళ్లను ఎదుర్కోవడం పట్ల చైతన్యపరిచారు. నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవడం నిర్ణయాలను తీసుకునే శక్తిని పెంపొందించుకోవడం వంటి అనేక అంశాలలో శ్రీ పరంజ్యోతి భగవతి భగవానుల అనుగ్రహంతో వారందరికీ మార్గ నిర్దేశం చేశారు.ఆనంద స్థితి,ఉన్నత చైతన్య స్థితిని మహిళలకు అందజేయడం జరిగింది.మహిళలు వారిలో అంతర్గతంగా దాగి ఉన్న శక్తిని ఉపయోగించుకుని జీవితంలో సంతోషాన్ని అమ్మ భగవానుల అనుగ్రహంతో పొందడం కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ తీర్థ ప్రసాదం,అన్నప్రసాదాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సేవకులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హరీష్ నోట... చంద్రబాబు మాట... టీడీపీ బాధ్యతలా

**మెదక్ :** ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణపై దృష్టి పెట్టారా? టిడిపిని బలోపేతం చేయాలని చూస్తున్నారా? టిడిపి రాష్ట్ర పగ్గాలు సమర్థవంతమైన నేతకు అప్పగించాలని భావిస్తున్నారా? ఇప్పటికే ఆ నేత దొరికారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఏపీలో మాదిరిగా తెలంగాణలో సైతం బిజెపితో జతకట్టాలని చంద్రబాబు చూస్తున్నారు. అంతకుముందు సరైన నేతకు టిడిపి పగ్గాలు అప్పగించాలని భావిస్తున్నారు. గత కొద్దిరోజులుగా చేస్తున్న కసరత్తు తుది దశకు చేరుకుంది. కొద్ది రోజుల్లో టిడిపి రాష్ట్ర పగ్గాలు ఓ నేతకు అప్పగిస్తారని తెగ ప్రచారం నడుస్తోంది.2023 తెలంగాణఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేయలేదు. కాసాని జ్ఞానేశ్వర్ కు టిడిపి రాష్ట్ర పగ్గాలు అప్పగించారు చంద్రబాబు. ఆయన చాలా క్రియాశీలకంగా వ్యవహరించారు. పార్టీ కార్యక్రమాలను కూడా పెంచారు. అయితే ఇంతలో అప్పటి జగన్ సర్కార్ చంద్రబాబును అరెస్టు చేసింది. 52 రోజులపాటు రిమాండ్ ఖైదీగా చంద్రబాబు జైలులోనే ఉండిపోవాల్సి వచ్చింది. ఆ సమయంలోనే తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరగడంతో.. టిడిపి పోటీకి దూరంగా ఉండి పోవాల్సి వచ్చింది. అయితే ఆ నిర్ణయంతో మనస్థాపానికి గురైన కాసాని జ్ఞానేశ్వర్ తెలుగుదేశం పార్టీకి గుడ్ బై చెప్పారు. కెసిఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అప్పటినుంచి తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష పదవి ఖాళీగా ఉంది. దాని భర్తీపై చంద్రబాబు ఎప్పటికప్పుడు ఫోకస్ చేసినా.. నియామకం మాత్రం చేపట్ట లేకపోయారు.అయితే ఇటీవల చాలా రకాల పేర్లు తెరపైకి వచ్చాయి.

# నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మాతృదినోత్సవం






**రాజేంద్రనగర్,మే11(సూర్యరేఖ)** తల్లి ప్రేమకు ప్రత్యామ్నాయం లేదు..తల్లి త్యాగాలు, సేవలు మన జీవితానికి వెలకట్టలేని వరం అని సేవా భారత్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జయప్రద దేవి పేర్కొన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్‌పల్లి డివిజన్ భావన ఋషి కాలనీలో మాతృది నోత్సవాన్ని నవయువ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనంలో క్లబ్ అధ్యక్షులు ఏర్వ కుమారస్వామి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని సాంస్కృతిక కార్యదర్శి గోంత్యాల శ్రీనివాస్ సమర్థంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్పీ తిరుపతమ్మ,ఆశావర్కర్ లక్ష్మి తల్లులకు పాదపూజ చేసి,శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.క్లబ్ విద్యార్థులు తమ తల్లులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు.అనంతరం సేవా భారత్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జయప్రద దేవికి పాద పూజ చేసి సత్కరించారు. అనంతరం తెలంగాణ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఏర్వ సత్య నారాయణ మాట్లాడుతూ..తల్లి సేవ పుణ్యఫలాలు ఇస్తుందని తల్లి ప్రేమ అమూల్యమైందని అన్నారు.ఈ కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి కొంపల్లి జగదీష్, సాంస్కృతిక కార్యదర్శి శ్రీనివాస్ తిరుపతమ్మ హేమలత, వందన గాయత్రి తెలంగాణ పద్మశాలి సహాయ కార్యదర్శి కాశీగారి యాదగిరి, అదేట్ల నరేష్,ఆడికే శ్రావణి, అంకం భార్గవి ఆశ వర్కర్‌లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. తల్లి ప్రేమ గురించి పాటలు ప్రసంగాలు వినిపించారు. పండుగ వాతావరణంలో సాగిన ఈ కార్యక్రమం అందరిలో తల్లి పట్ల గౌరవాన్ని పెంపొందించింది



# ప్రాణహిత చేవెళ్ల పునర్ ప్రారంభంతో సంబరాలు జరుపుకున్న రైతులు

**కామారెడ్డి,మే11(సూర్య రేఖ)** కామారెడ్డి పట్టణ కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తా ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పైలాన్ వద్ద జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు లింగారెడ్డి బిక్నూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు కామారెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మి రాజా గౌడ్ ఆధ్వర్యంలో షబ్బీర్ అలీ చిత్రపటానికి రైతులు కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కైలాస్ శ్రీనివాసరావు గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డిలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కైలాస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ..రైతు కళ్ళలో ఆనందమే షబ్బీర్ అలీ లక్ష్యమని,రైతుల పక్షపాతి షబ్బీర్ అలీ అని వ్యాఖ్యానించారు.ప్యాకేజీ పనుల పై సమీక్ష హర్షణీయమన్నారు.జిల్లా ప్రజలకు సాగునీరు అందించే లక్ష్యంతో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు హర్షణీయమని అన్నారు.తన జీవితకాలపు చిరకాల కోరిక ప్రాణహిత చేవెళ్ల (కాళేశ్వరం) 20,21,22 ప్యాకేజీ ద్వారా జిల్లాలో సాగు నీరు అందించేందుకు చివరి శ్వాస వరకు పోరాటం చేసైన దాన్ని పూర్తి చేస్తానని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ స్పష్టం చేయడం,యావత్ రైతాంగం కళ్ళల్లో ఆనందం కలిగించే అంశమన్నారు.జిల్లాకు చెందిన రైతులకు శాశ్వతంగా సాగు నీటి పరిష్కారం భూసేకరణ తదితర బిల్లుల చెల్లింపు కోసం రూ.23 కోట్లు మంజూరు చేయించి రైతంగానికి తీపి కబురు అందించారన్నారు. ఎత్తిపోతల పథకంపై రైతుల ఆశలు చిగురిస్తున్నాయని జిల్లా సస్యశ్యామలంగా మారుతుందని,ఆ ఘనత ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకే దక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బద్దం ఇంద్రకరణ్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పండ్లరాజు,కామారెడ్డి మండలాధ్యక్షులు గూడెం శ్రీనివాస్ రెడ్డి,ఎన్ఎస్ఈ జిల్లా అధ్యక్షులు ఐరేనీ సందీప్,బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సుదర్శన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్ మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షులు సిరాజుద్దీన్,బీసీ సెల్ అధ్యక్షులు పుట్నాల శ్రీనివాస్ కారంగుల అశోక్ రెడ్డి,దేవరాజ గౌడ్ లక్కపతిని గంగాధర్ మాజీ సర్పంచులు కౌన్సిలర్లు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# కల్లు రవాణాపై ఆంక్షలేమి లేవు

**నల్గొండ :** తెలంగాణ సంస్కృతిలో కల్లు ఒక భాగం. చాలా మంది తాటి, ఈత కల్లును ఇష్టంగా తాగుతుంటారు. కొందరు దాన్ని వ్యసనం అంటే.. మరికొందరు అలవాటు పడిన ఓ సాంప్రదాయం అంటుంటారు. ప్రకృతి ప్రసాదించిన అమృతమని చెబుతుంటారు. పట్టణాల్లో నివసించేవారు సైతం పల్లెటూళ్ల నుంచి వచ్చే తమ బంధువులు, స్నేహితుల ద్వారా కల్లును తెప్పించుకుంటుంటారు. అయితే ఇలా తీసుకొచ్చే క్రమంలో కొన్నిసార్లు ఇబ్బందులు తలెత్తుతాయి. ప్రైవేట్ వెహికల్స్‌లో అయితే ఓకే కానీ.. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ అయిన ఆర్టీసీ బస్సుల్లో కల్లును తీసుకెళ్లొచ్చా..? ఇదే విషయంపై ఓ మహిళ యవ్వారం చర్చకు దారి తీసింది.నల్గొండ జిల్లా కట్టంగూరుకు చెందిన ఓ మహిళ కల్లు బాటిళ్లతో నల్గొండ బస్సు ఎక్కింది. అది గమనించిన డ్రైవర్, కండక్టర్ బస్సులోకి కల్లు తీసుకురాకూడదని చెప్రారు. కల్లు బాటిళ్లు తీసుకెళ్లకూడదంటూ ఆమెను మధ్యలోనే దింపేశారు. దీంతో సదరు మహిళ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఏకంగా ఆ బస్సుకు అడ్డుగా నిలబడి నిరసన వ్యక్తం చేసింది. ఇది తమ ఊరిలో చేసే సాంప్రదాయమని.. పుట్టిన రోజు సందర్భంగా కల్లు తీసుకెళ్తున్నానని వెల్లడించింది. కల్లు తీసుకెళ్తుంటే.. నువ్వెవ్వరు నన్ను ఆపేదంటూ కాసేపు హల్‌చల్ చేసింది. సమాచారం తెలుసుకున్న ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ఆమెను శాంత పరిచారు. అనంతరం బస్సు అక్కడి నుంచి వెళ్లిపోయింది. అయితే అందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆర్టీసీ బస్సుల్లో కల్లు తీసుకురాకూడదనే రూల్ ఏమైనా ఉందా..? కల్లును బస్సులో తీసుకుపోవడాన్ని ప్రభుత్వం నిషేదించిందా? తెలంగాణలోని దానిని బ్యాన్ చేశారా..? ఈ విషయంలో ఆర్టీసీ యాజమాన్యం స్పందించాలని కొంతమంది నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇలా ఆ మహిళ యవ్వారం ఇప్పుడు కొత్త చర్చకు దారి తీసింది.ఇక రూల్స్ విషయానికొస్తే.. తెలంగాణలోని బస్సుల్లో కల్లు తీసుకెళ్లటం నిషేదం అంటూ స్పష్టమైన నిబంధనలు లేవు. సాధారణంగా ప్రయాణికులు తమ వ్యక్తిగత అవసరాల కోసం పరిమిత మోతాదులో తీసుకువెళ్లేందుకు అనుమతి ఉండవచ్చు. అయితే ఎక్కువ మె?త్తంలో తరలించడం చట్టవిరుద్ధం కావచ్చు. వాణిజ్యపరమైన ఉద్దేశ్యంతో కల్లును తరలించటం పైనా నిషేదం ఉండొచ్చు. పరిమిత మోతాదులో కల్లును తీసుకెళ్లినా.. ప్యాకింగ్ సరిగా ఉండాలి, ఇతరులకు అసౌకర్యం కలిగించకూడదు. అలాగే కల్లును అనుమతించే విషయంలో ఆర్టీసీ అధికారుల తుది నిర్ణయంపైనే ఆధారపడి ఉంటుంది. అయితే ఈ విషయంపై తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ఎక్సైజ్ అధికారులు క్లారిటీ ఇవ్వాల్సి ఉంటుంది.

## కార్మిక శాఖ శ్రమ శక్తి అవార్డు గ్రహీతకు సన్మానం..



**రాజేంద్రనగర్,మే11(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కార్మిక శాఖ శ్రమశక్తి అవార్డు తనను వరించడం సంతోషంగా ఉందని అవార్డు గ్రహీత రామారావు అన్నారు.ఆదివారం తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో అత్తాపూర్ కుమ్మరి సొసైటీలో ఘనంగా ఆయనను సన్మానించారు.ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ తన సేవలను గుర్తించి,తనకు శ్రమశక్తి అవార్డు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.అలాగే కార్మికుల సమస్యలను నిరంతరం పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మరి సంఘం అధ్యక్షుడు నుదునూరి కనకయ్య ప్రధాన కార్యదర్శి కొల్లూరు అనిల్,గోల్కొండ ఉత్సవ సమితి చైర్మన్ కాకులారం శంకర్ యాదయ్య శ్రీరాములు మహేష్,శ్రీకాంత్,అప్పారెడ్డి ముఖేష్ కృష్ణ,రామకృష్ణ,అనిల్,సజ్జన్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సింహ్మాస్వామి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్





**రాజేంద్రనగర్,మే11(సూర్యరేఖ)** నరసింహస్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ అన్నారు.ఆదివారం నర్సింహ్మాస్వామి జయంతి సందర్భంగా అత్తాపూర్ డివిజన్ పరిధిలోని తేజస్విని కాలనీలో శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.ఆయన నరసింహ స్వామి వారిని భక్తి శ్రద్ధలతో దర్శనం చేసుకున్నారు.ఎమ్మెల్యేకు ఆలయ పండితులు తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఆశీర్వదించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యను శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ...నర్సింహ్మ స్వామి చూపు ప్రజలందరిపై ఉండి సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.స్వామివారి ఆశీస్సులతో రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి చెందాలని వ్యాఖ్యానించారు.

## నేడు వైశాఖ సోమవారం సందర్భంగా ప్రత్యేక పూజలు





**కామారెడ్డి,మే11(సూర్య రేఖ)** నేడు వైశాఖ సోమవారం సందర్భంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని గాయత్రి విద్యుత్ నగర్ లో వెలసిన శ్రీ మంగళ గౌరీ సమేత మరకత మహా లింగేశ్వర ఆలయంలో ఉదయం అభిషేకాలు,సాయంత్రం వైశాక పూజ అనంతరం అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కమిటీ సభ్యులు తెలిపారు.ఆలయానికి వచ్చేవారు సాంప్రదాయ దుస్తులతో రావాలని కమిటీ సభ్యులు తెలిపారు.

# వేసవి నుంచి ఉపశమనం కోసం ఈ హిల్స్ స్టేషన్స్ బెస్ట్ ఎంపిక..



దక్షిణ భారతదేశంలో వేసవిలో ఉష్ణోగ్రత గణనీయంగా పెరుగుతుంది. అటువంటి పరిస్థితిలో ప్రజలు సెలవు దినాలలో ఎక్కడికైనా వెళ్ళాలనుకుంటారు. వేడి నుండి ఉపశమనం పొందడంతో పాటు మీ బడ్జెట్‌లోనే ప్రయాణించగల అనేక ప్రదేశాలు ఉన్నాయని మీకు తెలుసా. వేసవి సెలవులు ప్రారంభం అయ్యాయి. దీంతో పిల్లలను విహారయాత్రకు తీసుకెళ్లడానికి ఇదే ఉత్తమ అవకాశమని తల్లిదండ్రులు భావిస్తారు. వేసవి కాలంలో ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించడానికి హిమాచల్, కాశ్మీర్ , ఉత్తరాఖండ్ వంటి ప్రదేశాలకు వెళతారు. ఈ ప్రదేశాలు పర్వతాలతో నిండి ప్రకృతికి దగ్గరగా ఉంటాయి. దీంతో ఇక్కడ వేడి, తేమ నుండి ఉపశమనం లభిస్తుంది, కొన్ని రోజులైనా ప్రశాంతంగా గడపవచ్చని అనుకుంటారు. అయితే దక్షిణ భారతదేశం లో కూడా వేసవి నుంచి ఉపశమనం అందించే అనేక ప్రదేశాలున్నాయి.

మున్నార్: దక్షిణ భారతదేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన హిల్ స్టేషన్. ఇది పచ్చదనంతో నిండి ఉంటుంది. అందంలో కాశ్మీర్‌ను కూడా మించిపోతుంది. ఇక్కడి తేయాకు తోటలే దీనికి నిజమైన గుర్తింపు. వేసవిలో ఇక్కడి వాతావరణం చల్లగా.. తాజాగా ఉంటుంది. మీరు వెళ్తే తేయాకు తోటలను సందర్శించడంతో పాటు, ఎరవికులం నేషనల్ పార్క్, మట్టుపెట్టి ఆనకట్ట, అట్టుకల్ జలపాతాలను కూడా అన్వేషించవచ్చు.

ఊటీ : ఉదకమండలం అని హిల్ స్టేషన్ల రాణి అని కూడా పిలుస్తారు. ఈ హిల్ స్టేషన్ కూడా చాలా అందంగా.. ప్రశాంతంగా ఉంటుంది. ఇక్కడ వాతావరణం పచ్చదనం, ప్రశాంతతతో మనసుకు ఆహ్లాదాన్ని ఇస్తుంది. చాలా చక్కటి కలపతో చేసిన నివాసాలు డిఫరెంట్ అనుభవాన్ని ఇస్తాయి. వేసవిలో కూడా ఇక్కడ ఉష్ణోగ్రత చల్లగా ఉంటుంది. ఇక్కడ సందర్శించాల్సిన ప్రదేశాలు బొటానికల్ గార్డెన్, ఊు సరస్సు, దొడ్డబెట్ట శిఖరం.

కూర్గ్: ఇక్కడి పచ్చదనం, పర్వతాలు దీనిని స్వర్గంలా అందంగా కనిపించేలా చేస్తాయి. కూర్గ్‌ను స్కాట్లాండ్ ఆఫ్ ఇండియా అని కూడా పిలుస్తారు. ఇక్కడ కాఫీ తోటలను అన్వేషించవచ్చు. జలపాతాలను కూడా ఆస్వాదించవచ్చు. వేసవిలో సందర్శించడానికి , విశ్రాంతి తీసుకోవడానికి ఇది సరైన ప్రదేశం. ఇక్కడికి వెళ్తే ఖచ్చితంగా అబ్బి జలపాతం, దుబారే ఎలిఫెంట్ క్యాంప్, రాజా సీటు సందర్శించండి.

పొన్ముడి: పొన్ముడి సౌత్‌లోని తక్కువ రద్దీ ఉండే హిల్ స్టేషన్. స్వచ్ఛమైన గాలిని , పచ్చదనాన్ని ఆస్వాదించగల ప్రదేశం. ఈ ప్రదేశం ట్రెక్కింగ్, వన్యప్రాణులు, ప్రశాంతమైన లోయలకు అనువైనది. ఇక్కడ గోల్డెన్ వ్యాలీ, మినీ జలపాతాలు చూడదగ్గవి.

కున్నూర్: ఇది చాలా ప్రశాంతంగా, తక్కువ రద్దీగా ఉండే హిల్ స్టేషన్. ప్రశాంతమైన క్షణాలు గడపాలనుకుంటే కున్నూర్ ఉత్తమమైనది. ఇక్కడ టీ తోటలు, లాంగ్ డ్రైవ్‌లు, సహజ సౌందర్యాన్ని ఆస్వాదించవచ్చు. ఇక్కడ కేసిమ్స్ పార్క్, డాల్ఫిన్స్ నోస్, లాంబ్స్ రాక్ సందర్శించదగినవి.

# కరాచీ హల్వా మన దేశంలో ఎలా అడుగు పెట్టిందో తెలుసా..



భారతదేశంలో స్వీట్లకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. ఇక్కడ ప్రతి సంతోషకరమైన సందర్భంలోనూ స్వీట్లు తింటారు. పాకిస్తాన్, భారతదేశం మధ్య యుద్ధం లాంటి పరిస్థితి ఉన్న ఈ సమయంలో ఒక స్వీట్ చాలా వైరల్ అవుతోంది. ఈ స్వీట్ పేరు కరాచీ హల్వా. భారతదేశంలో స్వీట్లకు ప్రత్యేక స్థానం ఉంది. రకరకాల స్వీట్స్ ఉన్నాయి. ఎటువంటి సందర్భంలోనైనా స్వీట్స్ కు ప్రత్యేక స్థానం ఉంది. కొంతమందికి ఆహారం తిన్న తర్వాత కూడా స్వీట్లు తినాలని కోరుకుంటారు. పండగలు, పెళ్ళిళ్ళు, ఫంక్షన్లు వాటి సందర్భాల్లో ఇళ్లలో స్వీట్లు తప్పనిసరి. మన దేశంలో ప్రతి రాష్ట్రం, ప్రతి నగరం దాని సొంత ప్రత్యేకమైన స్వీట్లను కలిగి ఉంది. ఈ స్వీట్స్ భిన్నమైన రుచితో పాటు వాటి వెనుక కొన్ని ఆసక్తికరమైన కథలు కూడా ఉన్నాయి. అలాంటి ఒక తీపి వంటకం కరాచీ హల్వా. ఆ పేరు వినగానే ప్రజల మనసులో మెదిలే మొదటి ప్రశ్న ఏమిటంటే.. ఈ స్వీట్ పాకిస్తాన్‌లోని కరాచీ నుంచి వచ్చిందా అని. అవును.. ఈ స్వీట్ పాకిస్తాన్ నుంచి భారతదేశానికి వచ్చింది. కరాచీ హల్వా చరిత్ర ఎంత ఆసక్తికరంగా ఉంటుందో.. భారతదేశంతో దాని సంబంధం కూడా అంతే ప్రత్యేకమైనది. ఈ స్వీట్ రంగు రంగులుగా జెల్లీలా ఉంటుంది. అంతేకాదు ఇది చాలా రుచికరంగా ఉంటుంది. ఈ రోజు మనం కరాచీ హల్వా అంటే ఏమిటి? దాని చరిత్ర ఏమిటి? భారతదేశంతో దీని ప్రత్యేక సంబంధం ఏమిటి అనే విషయాలను తెలుసుకుందాం. దీనితో పాటు.. ఈ కరాచీ హల్వాకు సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలు తెలిస్తే ఎవరైనా సరే 'వావ్' అని అంటారు. కరాచీ హల్వాను మొక్కజొన్న పిండి, చక్కెర, నెయ్యి, డ్రై ఫ్రూట్స్ తో తయారు చేస్తారు. దీని ఆకృతి జెల్లీ లా ఉంటుంది. ఇది ఎరుపు, పసుపు , ఆకుపచ్చ రంగులలో తయారవుతుంది. ఈ హల్వా జీవిత కాలం సుదీర్ఘం అని చెప్పవచ్చు. ఈ స్వీట్‌ను 6 నెలల వరకు కూడా నిల్వ చేసుకోవచ్చు. కరాచీ హల్వా పాకిస్తాన్ సంప్రదాయ తీపి పదార్థం. అయితే భారతదేశంలో కూడా దీనికి ప్రముఖ స్థానం ఉంది. కరాచీ హల్వాను భారతదేశంలో బాంబే హల్వా అని పిలుస్తారు. దీని పేరు వెనుక ఒక ఆసక్తికరమైన కథ ఉంది. నిజానికి ఈ హల్వాను కరాచీ నగరానికి చెందిన ఆయ కా హల్వాయ్ కుటుంబం భారతదేశానికి తీసుకువచ్చింది. దీనిని నేడు చందు హల్వాయ్ కరాచీ హల్వా అని పిలుస్తారు. దేశ విభజన తర్వాత చందు హల్వాయ్ ఈ హల్వాను ముంబైలో అమ్మడం ప్రారంభించాడు. క్రమంగా ఈ స్వీట్ ముంబై ద్వారా దేశంలోని ఇతర రాష్ట్రాలకు వ్యాపించింది. నేడు స్వీట్ స్టాల్స్ లో హల్వా అమ్మకాలు సర్వ సాధారణం. పేరులో పాకిస్తాన్.. కానీ రుచిలో హిందూస్తాన్: ఈ మిఠాయికి కరాచీ పేరు పెట్టి ఉండవచ్చు, కానీ నేడు ఈ స్వీట్ భారతదేశంలోనే అధికంగా తయారు అవుతుంది. ఎక్కువ మంది దీనిని ఇష్టపడుతున్నారు. ఎక్కువ కాలం నిల్వ ఉంటుంది: ఈ స్వీట్ కి మరింత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే దీనిని దాదాపు 6 నెలల పాటు నిల్వ చేసి తినవచ్చు. అందుకే ప్రయాణా సమయంలో దీన్ని తీసుకెళ్లడం చాలా సాధారణం. కార్న్‌ఫ్లోర్ మ్యాజిక్: హల్వాను సుజీ రవ్వ, శనగ పిండి లేదా గోధుమ పిండి, మైదా పిండితో తయారు చేస్తారు. అయితే ఈ కరాచీ హల్వా తయారీకి కార్న్‌ఫ్లోర్‌ను ఉపయోగిస్తారు.

# ఫ్రిజ్‌లో మాంసం పెడుతున్నారా..?



మనలో చాలా మంది తమ అవసరానికి మించి మాంసం కొనుగోలు చేసి మిగిలిన భాగాన్ని ఫ్రిజ్‌లో నిల్వ చేస్తారు. అయితే ఇది జాగ్రత్తలు తీసుకోకపోతే ఆరోగ్యానికి హానికరమైనదిగా మారవచ్చు. నిపుణుల సూచనల ప్రకారం మాంసాన్ని కరెక్ట్ వే లో నిల్వ చేయకపోవడం వల్ల బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంటుంది.. ఇది మన ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. ఈ. కొలి (జుంఎష్టవతీఅఎష్ట్రఖు ఏశీశ్రీఱ) అనే సూక్ష్మజీవి ఫ్రిజ్‌లో ఉంచిన మాంసం మీద చేరే ప్రమాదం ఉంది. ఈ బ్యాక్టీరియా మనకు కనిపించదు.. వాసనతో కూడా గుర్తించలేము. కానీ ఇది శరీరంలో ప్రవేశించడంలో విపరీతమైన ప్రమాదం కలిగించవచ్చు. ఫ్రిజ్ నుండి మాంసాన్ని బయటకు తీసుకున్నప్పుడు ఈ సూక్ష్మజీవులు మన చేతులకు అంటుకునే అవకాశం ఉంటుంది. తరువాత అవి నోరు, ముక్కు లేదా కంటి ద్వారా మన శరీరంలోకి చేరే అవకాశం ఉంది.ఈ బ్యాక్టీరియా శరీరంలో ప్రవేశించిన వెంటనే జీర్ణవ్యవస్థలో ఇబ్బందులు మొదలవుతాయి. వాంతులు, బలహీనత, తల తిరగడం వంటి లక్షణాలు కనిపించవచ్చు. అలాగే అధిక వేడి, పొట్ట నొప్పి వంటి సమస్యలు కూడా తలెత్తవచ్చు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీ స్త్రీలు ఈ సూక్ష్మజీవుల ప్రభావానికి ఎక్కువగా గురయ్యే అవకాశం ఉంటుంది.మహిళలు ముఖ్యంగా ఈ బ్యాక్టీరియాతో అధికంగా ప్రభావితమవుతారు. ఈ బ్యాక్టీరియా యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్‌ను కలిగించే అవకాశం ఉంది. తరచుగా ఫ్రిజ్‌లో నిల్వ చేసిన మాంసాన్ని వాడే మహిళల్లో మూత్ర సంబంధ సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్యను పట్టించుకోకపోతే.. అది కిడ్నీకి కూడా హాని చేస్తుంది. ఈ మాంసాన్ని సరైన రీతిలో ఉడకబెట్టకపోతే ఫ్రిజ్‌లో ఉన్న బ్యాక్టీరియా నాశనం కాకుండా మిగిలిపోతుంది. అలా తినడం వల్ల ఫుడ్ పాయిజనింగ్ వంటి సమస్యలు ఏర్పడవచ్చు. ఫుడ్ పాయిజనింగ్ వల్ల తీవ్రమైన అలర్జీ, విరేచనాలు, చర్మంపై ఎరుపు గాట్లు, దురద వంటి సమస్యలు రావచ్చు. ఈ పరిస్థితిలో శరీరంలో వైకల్యాలు కూడా రావచ్చు.మాంసాన్ని కరెక్ట్ గా నిల్వ చేయాలంటే సరైన విధానాలు పాటించడం చాలా ముఖ్యం. మాంసం పోషక విలువలు కాపాడాలంటే దాన్ని శుభ్రంగా కడగటం మొదటిది. తర్వాత గాలి చొరబడకుండా ఉండే కంటైనర్‌లో పెట్టాలి లేదా సురక్షితమైన ప్లాస్టిక్ కవర్లో వేసి మూసివేయాలి. ఇందులోని వాసన కూడా బయటకు రాకుండా చూసుకోవాలి. ఫ్రిజ్‌లో ఉంచే ముందు మాంసాన్ని పూర్తిగా మూసివేసిన బ్యాగ్‌లో పెట్టడం మంచిది. అలాగే ఫ్రిజ్‌లో ఎక్కువ రోజులపాటు నిల్వ చేయకూడదు. గడువు తీరే లోపే వాడటం ఉత్తమం. వండకుండా ఎక్కువసేపు ఉంచితే బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంటుంది. మాంసాన్ని శుభ్రంగా నిల్వ చేస్తేనే అది ఆరోగ్యానికి హానికరం కాకుండా ఉంటుంది. ఇలా తగిన జాగ్రత్తలు తీసుకుంటే మాంసం పోషక విలువలను నిలుపుకుంటూ సురక్షితంగా ఉపయోగించుకోవచ్చు. ఫ్రిజ్‌లో నిల్వ చేసిన మాంసాన్ని ఉపయోగించే ముందు.. అది పూర్తిగా ఉడికినట్లు నిర్ధారించుకోవడం చాలా ముఖ్యం. వండిన తర్వాత కూడా కొంత సమయం పాటు వేడిగా ఉంచడం లేదా మరోసారి బాగా వేడి చేయడం అవసరం. ఇలా చేయడం వల్ల మాంసంలో ఉండే హానికరమైన బ్యాక్టీరియా పూర్తిగా నశిస్తుంది. అంతేకాకుండా మాంసాన్ని ఫ్రిజ్‌లో ఎక్కువ కాలం నిల్వ చేయకుండా.. వీలైనంత త్వరగా వినియోగించడం ఆరోగ్యానికి మంచిది. మాంసాన్ని ఫ్రిజ్‌లో నిల్వ చేయడం వల్ల ఆరోగ్య ప్రమాదాలు తలెత్తే అవకాశం ఉన్నప్పటికీ.. సరైన జాగ్రత్తలు తీసుకుంటే వాటిని నివారించవచ్చు. శుభ్రంగా కడగడం, సరైన కంటైనర్లలో నిల్వ చేయడం, పరిమితి గడువు లోపలే వాడటం, పూర్తిగా ఉడికించడం వంటి జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యపరమైన సమస్యలను అధిగమించవచ్చు.

# ఏలినాటి శని దోషంతో ఇబ్బందిపడుతున్నారా..




జ్యోతిష్య శాస్త్రంలో నవ గ్రహాలకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ నవ గ్రహాల్లో శనీశ్వరుడుకి ప్రత్యేక స్థానం ఉంది. ఎవరి జాతకంలోనైనా మందగమనుడు బలహీనంగా ఉంటే వారి జీవితంలో అనేక ఇబ్బందులు తలెత్తుతాయి. ముఖ్యంగా ఏలి నాటి శని, శని దోషంతో ఎవరైనా ఇబ్బంది పడుతుంటే శని అనుగ్రహం కోసం కొన్ని ప్రత్యేక నివారణ చర్యలు సహాయపడతాయి. వారి జీవితాలపై సానుకూల ప్రభావాన్ని చూపుతాయి. హిందూ మతంలో జీవితంలోని అన్ని సంఘటనలు మన జాతకంలో ఉన్న గ్రహాల స్థానం ఆధారంగా జరుగుతాయి. జాతకంలో గ్రహాల స్థానాలు మారడం వల్ల జీవితంపై సానుకూల, ప్రతికూల ప్రభావాలు రెండూ ఉంటాయి. హిందూ మత గ్రంథాల ప్రకారం శనీశ్వరుడిని న్యాయ దేవుడిగా భావిస్తారు. శనీశ్వరుడు మనుషులకు కర్మలను బట్టి ఫలితాలను ఇస్తాడు. అయితే జన్మ కుండలిలోని శని దోషం ఉంటే ముఖ్యమైన పనిలో అడ్డంకులు సృష్టిస్తుంటే.. చేపట్టిన పనులకు తగిన ఫలితం పొందకపోతే జీవితంలో ఏలి నాటి శని లేదా శని ధైయ్యం తో ఇబ్బంది పడే అవకాశం ఉంది. ఈ సమయంలో ప్రజలు మంచి పనులు చేయకుండా, సరైన మార్గంలో రాకుండా నిరోధించడానికి శనీశ్వరుడు వారి జీవితాల్లో అనేక అడ్డంకులను సృష్టిస్తాడు. హిందూ మత విశ్వాసాల ప్రకారం శనీశ్వరుడిని పూజించడం వల్ల మీ జీవితంలోని అన్ని సమస్యలు తొలగిపోతాయి. దీనితో పాటు జీవితంలో సానుకూల శక్తిని సృష్టిస్తుంది. పనిలో పురోగతి సాధించడానికి సహాయపడుతుంది. ఎవరి జాతకంలో శనీశ్వరుడిని ఏలి నాటి దశ జరుగుతున్నా.. శని స్థానం కారణంగా బాధపడుతున్నా.. ఖచ్చితంగా కొన్ని ప్రత్యేక నివారణలను ప్రయత్నించండి. ఈ చర్యలన్నీ తీసుకోవడం వల్ల మీ జీవితంలోని అన్ని సమస్యలను అధిగమించడానికి, మీ జీవితంలో పురోగతి సాధించడానికి కూడా మీకు సహాయపడుతుంది. ఆ ఆలయంపై పాక్ సైన్యం బాంబుల వర్షం.. అయినా పేలని బాంబులు ఎక్కడంటే శనివారం రోజు రాత్రి చంద్రుని ముందు ఆవాల నూనె దీపం వెలిగించి.. అందులో నల్ల నువ్వులు, నల్ల మినపప్పు వేయండి."ఓం శం శనిశ్చరాయ నమః" అనే శని మంత్రాన్ని తప్పకుండా జపించండి.ఖచ్చితంగా పేదలకు సేవ చేయండి, నల్ల బూట్లు, చెప్పులు, దుప్పట్లు దానం చేయండి.శనివారం నాడు నల్ల నువ్వులు, ఇనుము, మినపప్పు, నూనె దానం చేయండి.ఈ విషయాలపై ప్రత్యేక శ్రద్ధ వహించండిపురాణ మత గ్రంథాల ప్రకారం శనివారం శనీశ్వరుడిని పూజించడం ద్వారా జీవితంలో మంచి జరగడం ప్రారంభమవుతుంది. కొన్ని ప్రత్యేక నివారణలు ప్రభావవంతంగా పని చేస్తాయి. జీవితంలోని అన్ని సమస్యలను తగ్గడం మొదలవుతాయి. జీవితాంతం మంచి పనులు చేసే వారి పట్ల, ఎటువంటి తప్పులు చేయని వారి పట్ల శనీశ్వరుడు ఎల్లప్పుడూ అనుగ్రహంతో ఉంటాడు. శని అనుగ్రహం కోసం జీవితంలో చెడు సహవాసానికి దూరంగా ఉండాలని.. జీవితాంతం దేవుడిని ఆరాధించడం, దానధర్మాలు చేయడం కొనసాగించాలని పురాణ మత గ్రంథాలలో చెప్పబడింది. గ్రంథాల ప్రకారం, శనీశ్వరుడి ప్రతి రూపంగా భావిస్తారు. అందుకే శనిదేవుడితో పాటు మహాదేవుడిని పూజిస్తాడు. శివుడిని నిర్మలమైన హృదయంతో పూజించడం ద్వారా జీవితంలోని అన్ని సమస్యలు తొలగిపోతాయి.

సూర్య



# బిజినెస్

## సీసం నుంచి గోల్డ్ ఉత్పత్తి బంగారాన్ని బఠానీల్లా కొనేయొచ్చా?



బంగారం ధరలు రోజురోజుకి భారీగా పెరిగిపోతున్నాయి. చాలామందికి గోల్డ్ కొనుగోలు చేయడం, ఇకపై సాధ్యమేనా అనే అనుమానులు కూడా పుడుతున్నాయి. ఇలాంటి సమయంలో.. యూరోపియన్ ఆర్గనైజేషన్ ఫర్ న్యూక్లియర్ రీసెర్చ్(సీఈఆర్ఎన్)లోని భౌతిక శాస్త్రవేత్తలు సీసాన్ని బంగారంగా మార్చడంలో సక్సెస్ సాధించారు. విడుదల చేసిన ఒక ప్రకటన ప్రకారం.. సీస కేంద్రకాల అధిక శక్తి.. ఘర్షణల సమయంలో బంగారు కేంద్రకాలుగా మారడాన్ని పరిశోధకులు గమనించారు. స్విట్జర్లాండ్‌లోని జెనీవా సమీపంలోని సీఈఆర్ఎన్ ప్రయోగశాలలో సీసాన్ని బంగారంగా మార్చారు. మూలకాల మధ్య ప్రోటాన్ సంఖ్యలో తేడాల (సీసానికి 82, బంగారానికి 79) వద్ద బంగారంగా రూపొందించడం కొంత కష్టమే అయినప్పటికీ.. కాంతి వేగంతో ప్రయాణించే సీసపు కిరణాలలోని అయాన్లు అప్పుడప్పుడు ఒకదానికొకటి ఎదురుగా ఢీకొనకుండా ప్రయాణిస్తాయి. ఇలా జరిగినప్పుడు ఒక అయాన్ చుట్టూ ఉన్న తీవ్రమైన విద్యుదయస్కాంత క్షేత్రం.. శక్తి పల్స్‌ను సృష్టిస్తుంది. ఆ సమయంలో సీసపు కేంద్రకం నుంచి మూడు ప్రోటాన్‌లను బయటకు పంపడానికి ప్రేరేపిస్తుంది. ఇలా జరిగినప్పుడు సీసం బంగారంగా మారుతుంది. 'సూపర్ ప్రోటాన్ సింక్రోట్రాన్' అని పిలువబడే మరొక సీఈఆర్ఎన్ యాక్సిలరేటర్.. 2002 నుంచి 2004 వరకు సీసం బంగారంగా మారడాన్ని గమనించిందని న్యూయార్క్‌లోని స్టోనీ బ్రూక్ యూనివర్సిటీ భౌతిక శాస్త్రవేత్త 'జియాంగ్‌యాంగ్ జియా' చెప్పారు. కానీ ఇప్పుడు తాజాగా జరిగిన ప్రయోగాలు అధిక శక్తితో ఉన్నాయి. ఈ విధానంలో బంగారాన్ని మరింత ఎక్కువ సృష్టించవచ్చని ఆయన అన్నారు. ఈ పద్ధతిలోనే మరింత గోల్డ్ ఉత్పత్తి చేస్తే.. బంగారం సప్లై పెరుగుతుంది. సప్లై పెరిగితే.. డిమాండ్ తగ్గుతుంది. ఇదే జరిగితే బంగారం ధరలు భారీగా తగ్గిపోతాయి. అతి తక్కువ ధరలకే అందుబాటులోకి వచ్చేస్తుంది.

## ట్రిప్ కోసం బెస్ట్ గ్యాడ్జెట్స్ ఇవే..



ప్రపంచాన్ని చుట్టేయడం ఒక అందమైన అనుభవం. అందుకే, చాలామంది కాస్త తీరిక దొరికితే చాలు, బ్యాగ్‌లో బట్టలు సర్దేసుకుని, ప్రయాణాలకు సిద్ధపడుతుంటారు. ఇప్పుడు మీ ప్రయాణాన్ని మరింత సులభంగా, సౌకర్యవంతంగా మార్చేయడానికి అవసరమయ్యే ఎనర్జీ గేర్స్.. ఈ గ్యాడ్జెట్స్..

**చేతిలోనే వాటర్ ఫిల్టర్**

ప్రయాణించేటప్పుడు ప్రతిచోటా శుభ్రమైన నీరు దొరకడం చాలా కష్టం. అలాగని, అపరిశుభ్రమైన నీటిని తాగితే, రోగాల బారిన పడతాం. ఇందుకోసమే మార్కెట్‌లోకి వివిధ వాటర్ ప్యూరిఫైయింగ్ వాటర్ బాటిల్స్ అందుబాటులోకి వచ్చేశాయి. ఇవి ఫిల్టర్, యూవీ- సీ లైట్ పద్ధతులతో నీటిలోని బ్యాక్టీరియా, వైరస్, ఇతర సూక్ష్మజీవులను, మలినాలను తొలగించి శుభ్రమైన తాగునీటిని అందిస్తాయి. ఇవి క్యాంపింగ్, ట్రెక్కింగ్, ట్రావెలింగ్ చేసే వారికి బాగా ఉపయోగపడతాయి. బ్యాటరీలతో పనిచేసే వీటిని చార్జ్ చేసుకొని వాడుకోవచ్చు. ధర వివిధ కంపెనీలను బట్టి రూ. పది నుంచి ఇరవై వేల వరకు ఉంటాయి.

# సబ్సిడీలు ఎగవేస్తున్న కాంగ్రెస్ సర్కార్.. ఆఫీసుల చుట్టూ చక్కర్లు కొడుతున్న బాధితులు




**హైదరాబాద్ :** సబ్సిడీలకు రాష్ట్ర ప్రభుత్వం మంగళం పాడబోతున్నదా..ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇది నిజమేననిపిస్తున్నది. కొంత సొంత పెట్టుబడి, మరికొంత బ్యాంకు వద్ద రుణం తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలతో కొత్తగా పరిశ్రమలను ఏర్పాటు చేయాలని చూస్తున్న వారికి రాష్ట్ర సర్కార్ గట్టి షాకిచ్చింది. ప్రభుత్వ ప్రోత్సాహకాలు లేకుండా పరిశ్రమ పెట్టేవారు చాలా అరుదు. అయితే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. భారీ పెట్టుబడులు వస్తున్నాయని, అంతర్జాతీయ సంస్థలు ఇక్కడ యూనిట్లను ఏర్పాటు చేస్తున్నాయని గొప్పలు చెబుతున్న రేవంత్ సర్కార్ ఇక్కడ పరిస్థితి పూర్తిగా భిన్నంగా తయారైంది. ప్రోత్సాహకాలు అందించడంలో పూర్తిగా విఫలమవుతున్నారు. చిన్న స్థాయి సంస్థల నుంచి మధ్య స్థాయి కంపెనీల వరకు సబ్సిడీల రూపంలో చెల్లించాల్సిన రూ.3,500 కోట్లు పెండింగ్‌లో ఉండటం చూస్తుంటే వీరికి మొండిచెయ్యి చూపించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. గడిచిన ఏడాదిగా వీరికి సబ్సిడీలు అప్పుడు..ఇప్పుడు అంటు కాలం వెళ్లదీస్తున్నాయి తప్పా ముందుకు సాగడం లేదు.

**ప్రకటనలు ఘనం.. చేతలు శూన్యం!**

ప్రభుత్వ ప్రకటనలు, లక్ష్యాలు చూస్తుంటే ఉట్టికి ఎదరలేనమ్మ ఆకాశానికి ఎగిరినట్టుంది అనే సామెత గుర్తుకురాక మానదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి (2025-26) ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రభుత్వం పరిశ్రమలు, వాణిజ్యశాఖకు రూ. 3,898 కోట్లు కేటాయించింది. ఇందులో భారీ పరిశ్రమల ప్రోత్సాహకాలకు రూ.1,730 కోట్లు, గ్రామీణ, చిన్నతరహా పరిశ్రమలకు రూ.1,049 కోట్లు, క్యాపిటల్ వర్క్స్‌కు రూ.371 కోట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాలకు రూ.137 కోట్లు ఖర్చుచేయనున్నట్లు ప్రకటించింది. అంతేకాదు, వచ్చే ఐదేళ్లలో రూ. 4 వేల కోట్లతో 25వేలకు పైచిలుకు కొత్త ఎంఎస్ఎంఈ పరిశ్రమలను స్థాపించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఇవికాకుండా రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో గ్రీన్‌ఫీల్డ్ ఫార్మా క్లస్టర్ల ఏర్పాటు చేసి అక్కడ యాంటీ బయోటిక్స్, సింథటిక్ డ్రగ్స్, వ్యాక్సిన్లు, న్యూట్రా స్యూటికల్స్, హెర్బల్ ఔషధ ఉత్పత్తులు, కాస్మోటిక్స్ తదితర వాటికి ప్రాధాన్యత కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పారిశ్రామిక వికేంద్రీకరణే లక్ష్యంగా మెగా మాస్టర్‌ప్లాన్-2050ని రూపొందించి.. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతా ల్లో ఐటీ, ఫార్మా, హెల్త్‌కేర్, ఫుడ్ ప్రాసెసింగ్, స్పోర్ట్స్, ఆటోమొబైల్, గార్మెంట్స్, చేనేత, ఆభరణాలు తదితర క్లస్టర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే, హైదరాబాద్-వరంగల్ పారిశ్రామిక కారిడార్ ఎన్‌హెచ్-163కి ఇరువైపులా పారిశ్రామిక క్లస్టర్లను ఏర్పాటు చేయాలని కూడా లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రభుత్వ ప్రణాళికలు బాగానే ఉన్నప్పటికీ ముందు చిన్నచిన్న యూనిట్లు పెట్టుకున్నవారికి ఇవ్వాల్సిన సబ్సిలు విడుదలచేస్తే బావుంటుందని పరిశ్రమవర్గాలు కోరుతున్నాయి.

**యువతకు చేదువార్త**

రాష్ట్ర ప్రభుత్వం గతేడాది సెప్టెంబర్‌లో నూతన ఎంఎస్ఎంఈ పాలసీని ప్రవేశపెట్టిన విషయం విధితమే. ఏడు నెలలు దాటినా ఇంతవరకు దీనికి సంబంధించిన మార్గదర్శకాలు జారీ చేయలేదు. ఈ నేపథ్యంలో చిన్న చితక యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు ముందుకొచ్చిన యువతకు సబ్సిడీలు రావడంలేదనే చేదువార్త తెలుసుకొని వారు వెనక్కి తగ్గుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు దొరక్క ఏదో ఒక పరిశ్రమ ఏర్పాటు చేసుకొని సొంతకాళ్లపై నిలబడాలనుకునేవారు ప్రభుత్వ వైఖరితో తీవ్ర నిరాశకు గురవుతున్నారు. దాదాపు 20 వేలకిపైగా ఎంఎస్ఎంఈల వ్యవస్థాపకులకు రూ. 3,500 కోట్లవరకూ సబ్సిడీలు రావాల్సివుంది. ఇందులో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి సుమారు రూ.1,650 కోట్లు కాగా, జనరల్ కేటగిరీలోనివారికి దాదాపు రూ.1,850 కోట్ల వరకు సబ్సిడీలు పెండింగులో ఉన్నట్లు అధికారవర్గాలు వెల్లడించాయి. భారీగా పెట్టుబడులు రాబడుతున్నట్లు సర్కారు గొప్పలు చెబుతున్నప్పటికీ ఏ ఒక్కటీ క్షేత్రస్థాయిలో కానరావడంలేదు. దీనికితోడు చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసుకునేవారికి కూడా ప్రోత్సాహకాలు ఇవ్వకపోవడంతో రాష్ట్రంలో పారిశ్రామికరంగం పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. మరోవైపు, సబ్సిడీల కోసం ఎంపికైన వారితో పరిశ్రమల శాఖ కార్యాలయం నిత్యం కిటకిటలాడుతున్నది. ప్రభుత్వం సబ్సిడీ మంజూరు చేయబట్టే తాము బ్యాంకు నుంచి రుణాలు తీసుకొని పరిశ్రమ ఏర్పాటు చేసుకున్నట్లు, ఇప్పుడు సబ్సిడీలు రాక, బ్యాంకులకు వడ్డీలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు వాపోతున్నారు. కాగా, అధికారులు మాత్రం తాము ఏమీ చేయలేమని చేతులెత్తేస్తున్నారు. ఏదైనా ఉంటే ప్రభుత్వంతోనే మాట్లాడుకోవాలని, ఆఫీసులో తమ పనులకు అంతరాయం కలిగించవద్దని వారు చిరాకుపడుతున్నారు.

# ఫార్మాపై 'ట్రంప్' పన్నులు తప్పవా?



**హైదరాబాద్:** దాదాపు 60కి పైగా దేశాల నుంచి అమెరికాలోకి దిగుమతి అయ్యే ఉత్పత్తులపై ఎడాపెడా సుంకాలు విధించి... ఫార్మా రంగాన్ని మినహాయించిన ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ ఈ రంగాన్ని అనిశ్చితిలోకి నెడుతున్నారు. 'ఔషధాలపై పన్నులు వేస్తారా?' అని అడిగితే 'అవును, వేయబోతున్నాం' అని ఆయన ఇటీవల స్పష్టం చేసిన విషయం విదితమే. యూఎస్- భారత్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యంలో మన దేశానికి మిగులు, అమెరికాకు లోటు ఉంది. ఇందులో సింహభాగం వాటా ఫార్మా రంగానిదే. ఇక్కడి నుంచి ఏటా దాదాపు 9 బిలియన్ డాలర్ల విలువైన మందులను అమెరికా దిగుమతి చేసుకుంటోంది. ఇంకా వజ్రాభరణాలు, ఇంజినీరింగ్ ఉత్పత్తులను అమెరికాకు మనం ఎగుమతి చేస్తున్నాం. ద్వైపాక్షిక వాణిజ్యంలో లోటు తగ్గించుకోవాలంటే అమెరికా మనదేశంలోని ఫార్మా రంగంపై దృష్టి సారించాలి. ట్రంప్ ఇప్పుడు చేస్తోంది అదేనని స్థానిక నిపుణులు పేర్కొంటున్నారు. కాబట్టి మందుల దిగుమతులపై అమెరికా ప్రభుత్వం పన్నుల వేయడం ఖాయమేనని, దీన్ని ఎలా ఎదుర్కొనాలనే విషయాన్ని ఫార్మా కంపెనీలు ఆలోచించుకోవాలని ఆ వర్గాలు వివరిస్తున్నాయి.

**చైనాకు నష్టం.. మనకు అవకాశమేనా?**

మందుల ఉత్పత్తిలో భారత్, చైనా దేశాలు అగ్రగామిగా ఉన్నాయి. తుది ఔషధాల్లో (ట్యాబ్లెట్లు, క్యాప్సూల్స్) మనదేశానిది పైచేయి కాగా, ఏపీఐ ఔషధాలు, బయోలాజిక్స్‌లో చైనా ముందుంటుంది. అమెరికాకు ఈ రెండు దేశాలు పెద్దఎత్తున మందులు ఎగుమతి చేస్తున్నాయి. చైనా మీద భారీగా పన్నులు విధించడమే కాకుండా, భారత్ సహా మిగతా దేశాలకు 90 రోజుల పాటు ట్రంప్ మినహాయింపు ఇచ్చారు. అందువల్ల అమెరికా పన్నుల వ్యవహారాన్ని మనదేశం ఒక గొప్ప అవకాశంగా మార్చుకోవచ్చని అభిప్రాయపడే విదేశీ వర్తక నిపుణులు ఉన్నారు. చైనా దేశానికి కలిగే నష్టం, మనదేశానికి లాభంగా మారుతుందని స్థానిక ఔషధ పరిశ్రమ ప్రతినిధి ఒకరు విశ్లేషించారు.

# స్మృతి మందాన సెంచరీ.. ముక్కోణపు సిరీస్ ఫైనల్‌లో భారత్ భారీ స్కోర్




కొలంబోలో శ్రీలంకతో జరుగుతున్న మహిళల ముక్కోణపు సిరీస్ ఫైనల్ మ్యాచ్‌లో భారత మహిళా క్రికెట్ జట్టు భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ స్మృతి మందాన సెంచరీ చేయడంతో నిర్ణీత 50 ఓవర్లలో భారత్ ఏడు వికెట్ల నష్టానికి 342 పరుగులు రాబట్టింది. శ్రీలంక ముందు 343 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది. ముందుగా టాస్ గెలిచిన భారత్ బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్లు స్మృతి మందాన, ప్రతికా రావల్ జట్టుకు మంచి శుభారంభాన్ని ఇచ్చారు. ఇద్దరూ 70 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పిన తర్వాత ప్రతికా రావల్ (49 బంతుల్లో 30 పరుగులు) ఔట్ అయ్యింది. భారత్ 14.5 ఓవర్లలో ఒక వికెట్ నష్టానికి 70 పరుగులు చేసింది. ఆ తర్వాత మందానకు వన్ డౌన్ బ్యాటర్ హర్లీన్ డియోల్ జతచేరింది. తర్వాత మందాన ధాటిగా ఆడింది. కేవలం 92 బంతుల్లో 12 ఫోర్లు, రెండు సిక్సర్ల సాయంతో సెంచరీ చేసింది. హర్లీన్‌తో కలిసి 95 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. చివరికి 33వ ఓవర్లలో 116 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ఔట్ అయ్యింది. 101 బంతుల్లో రెండు సిక్సులు, 15 ఫోర్లతో 116 పరుగులు చేసింది. మందాన ఔటయ్యేటప్పటికి భారత్ 32.3 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 190 పరుగులతో ఉంది. హర్లీన్ డియోల్ 56 బంతుల్లో నాలుగు బౌండరీలతో 47 పరుగులు చేసి పెవిలియన్‌కు చేరింది. ఆఖరులో సుగంధిక కుమారి 30 బంతుల్లో 41 పరుగులు రాబట్టింది. ఆఖరికి నిర్ణీత 50 ఓవర్లలో 342 పరుగులు చేసి శ్రీలంక ముందు 343 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది.

## రోహిత్ శర్మ స్థానంలో యువ సంచలనం.. ఇక భారత్‌కు తిరుగులేదు?




ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌కు ముందు భారత క్రికెట్ జట్టు ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. ఇప్పటికే రోహిత్ శర్మ టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి అందరికి షాకివ్వగా.. హిట్‌మ్యాన్ బాటలోనే స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి నడుస్తున్నట్లు తెలుస్తోంది. టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించాలని కోహ్లి నిర్ణయించుకున్నట్లు సమాచారం. విరాట్ తన నిర్ణయాన్ని ఇప్పటికే బీసీసీఐకి తెలియజేసినట్లు పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి. అయితే ఇంగ్లండ్ సిరీస్ వరకు అయినా కొనసాగాలని కోహ్లిని ఒప్పించేందుకు బీసీసీఐ పెద్దలు ప్రయత్నాలు చేస్తున్నట్లు వినికిడి. కోహ్లి టెస్టుల్లో కొనసాగుతాడా లేదా రోహిత్ బాటలోనే నడుస్తాడా? అన్నది మే 23న తేలిపోనుంది. ఆ రోజున ఇంగ్లండ్ టూర్‌కు భారత జట్టుతో పాటు కొత్త కెప్టెన్‌ను కూడా బీసీసీఐ ప్రకటించనుంది. కెప్టెన్‌గా శుబ్‌మన్ గిల్ ఎంపిక దాదాపు ఖాయం కాగా.. ప్లేయర్‌గా రోహిత్ శర్మ స్థానాన్నిమాత్రం తమిళనాడు యువ సంచలనం సాయిసుదర్శన్‌తో భర్తీ చేయాలని బీసీసీఐ భావిస్తున్నట్లు సమాచారం. సాయిసుదర్శన్ ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. ఫార్మాట్‌తో సంబంధం లేకుండా దుమ్ములేపుతున్నాడు. ఐపీఎల్-2025లో గుజరాత్ టైటాన్స్ తరపున ఆడుతున్న సుదర్శన్ పరుగులు వరద పారిస్తున్నాడు. ఇప్పటివరకు 11 మ్యాచ్‌ల్లో 5 హాఫ్ సెంచరీలతో 509 పరుగులు చేశాడు. అతడి ఆటను చూసి మాజీలు ఫిదా అయిపోయారు. రవిశాస్త్రి వంటి దిగ్గజ క్రికెటర్లు సుదర్శన్‌ను ఇంగ్లండ్ టూర్‌కు ఎంపిక చేయాలని సెలక్టర్లను సూచించారు. దీంతో భారత తరపున వన్డే, టీ20ల్లో అరంగేట్రం చేసిన సుదర్శన్.. ఇప్పుడు టెస్టుల్లో ఆడేందుకు సిద్ధమయ్యాడు. సుదర్శన్‌కు ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో మంచి రికార్డు ఉంది. రంజీ ట్రోఫీ సీజన్లలో తమిళనాడు తరపున ఎన్నో మ్యాచ్ విన్నింగ్ నాక్స్ ఆడాడు. 29 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 7 సెంచరీలతో 1957 పరుగులు చేశాడు. సుదర్శన్ అత్యధిక వ్యక్తిగత స్కోర్ 213గా ఉంది. భారత్ తరుపున ఆడిన 3 వన్డేలలో 2 అర్ధ సెంచరీలతో 127 పరుగులు చేశాడు. అదేవిధంగా ఇంగ్లండ్ కౌంటీల్లో ఆడిన అనుభవం కూడా అతడికి ఉంది.

# స్పోర్ట్స్

## ఆర్సీబీ కెప్టెన్‌గా జితేష్ శర్మ?




భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తల కారణంగా ఐపీఎల్-2025ను బీసీసీఐ వారం రోజుల పాటు తాత్కాలికంగా వాయిదా వేసిన సంగతి తెలిసిందే. అయితే పరిస్థితులు కాస్త చల్లారడంతో ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌ను తిరిగి ప్రారంభించాలని బీసీసీఐ భావిస్తోంది. మే 15 నుంచి ఐపీఎల్ రీ స్టార్ట్ కానున్నట్లు పలు రిపోర్ట్‌లు పేర్కొంటున్నాయి. మంగళవారం (మే 13) నాటికి ఆటగాళ్లందరినీ జట్టుతో చేరేలా చూసుకోవాలని ఫ్రాంఛైజీలకు ఐపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. డబుల్ హెడర్ (ఒకే రోజు రెండు) మ్యాచ్‌లు నిర్వహించి, ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారమే మే 25న ఈ ఏడాది సీజన్‌కు ముగింపు పలకాలని బీసీసీఐ యోచిస్తోంది.

**ఆర్సీబీ కెప్టెన్‌గా జితేష్ శర్మ..**

ఇక ఇది ఇలా ఉండగా.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కెప్టెన్ రజత్ పాటిదార్ గాయం కారణంగా కనీసం ఒక మ్యాచ్‌కైనా దూరమయ్యే అవకాశముంది. మే 3న చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు పాటిదార్ చేతి వేలికి గాయమైంది. దీంతో అతడికి రెండు వారాల పాటు విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు. ఈ క్రమంలో అతడు కనీసం రెండు మ్యాచ్‌లకైనా దూరమవుతాడని అంతా భావించారు. కానీ ఐపీఎల్-2025లో మధ్యలోనే ఆగిపోవడంతో ఆర్సీబీకి కలిసొచ్చింది. అతడు చేతి వేలి గాయం నుంచి కోలుకుంటున్నాడు. ఒకవేళ ఐపీఎల్-2025 మే 15 నుంచి తిరిగి ప్రారంభమైతే.. లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌కు పాటిదార్ కానున్నాడు. పాటిదార్ గైర్హాజరీలో వికెట్ కీపర్ బ్యాటర్ జితేష్ శర్మ ఆర్సీబీ జట్టును నడిపించనున్నాడు. ఇప్పటికే ఈ విషయాన్ని జితేష్ శర్మ ధ్రువీకరించాడు. "లక్నో సూపర్ జెయింట్స్‌తో మ్యాచ్‌కు పాటిదార్ దూరమయ్యాడు. అతడి స్థానంలో కెప్టెన్‌గా నాకు అవకాశమిచ్చినందుకు ధన్యవాదాలు తెలపాలనుకుంటున్నాను. ఇది నాకు, నా కుటుంబానికి చాలా గొప్ప విషయం. దేవదత్ పడిక్కల్, రజిత్ పాటిదార్ ఇద్దరూ అందుబాటులో లేనందున, వారిస్థానాలను ఎవరితో భర్తీ చేయాలని నేను ఆలోచిస్తున్నాను. నాకు నిజంగా ఇది చాలా పెద్ద బాధ్యత" అని ఐపీఎల్ సస్పెన్షన్‌కు ముందు జితేష్ శర్మ ఆర్సీబీ బోల్డ్ డైరీస్‌లో పేర్కొన్నాడు. ఒకవేళ మే 15న ఐపీఎల్ తిరిగి ప్రారంభం కాకపోతే కెప్టెన్సీ అవకాశాన్ని జితేష్ కోల్పోయే ఛాన్స్ ఉంది.




# ఇది సూపర్'హిట్' బొమ్మ.. ఒకేచోట కలిసిన టాలీవుడ్ దర్శకులు

నాని హీరోగా శైలేశ్ కొలను దర్శకత్వం వహించిన చిత్రం 'హిట్: ది థర్డ్ కేస్' మే 1న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో శైలేశ్ తాజాగా తోటి దర్శకులతో మీట్ అయ్యారు. దీనికి సంబంధించిన ఫొటోను ఆయన ఎక్స్ వేదికగా పంచుకున్నారు. "కష్ట సమయాల్లో నాకు తోడుగా నిలిచిన వ్యక్తులతో నా విజయాన్ని పంచుకోవడం కంటే మంచి మార్గం ఏముంటుంది. టాలీవుడ్‌లోని మేమంతా (ఫొటోలోని దర్శకులను ఉద్దేశించి) ఎప్పుడూ టచ్‌లోనే ఉంటాం. యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటూనే ఉంటాం. సినిమాలను కలిసి సెలబ్రేట్ చేసుకుంటాం. ఇదే కుటుంబం అంటే" అని శైలేశ్ కొలను రాసుకొచ్చారు. ఈ ఫొటోలో సాయి రాజేశ్, బుచ్చిబాబు, శివ నిర్వాణ, అనుదీప్, మున్నా, పవన్ సాధినేని, రాహుల్ సాంకృత్యాయన్, భరత్ కమ్మా, చందూ మొండేటి, ప్రశాంత్ వర్మ, శ్రీరామ్ ఆదిత్య, సందీప్ రాజ్, వెంకీ కుడుముల, వశిష్ఠ, హసిత్, వివేక్ ఆత్రేయ, సాగర్ కె.చంద్ర వంటి దర్శకులను చూడొచ్చు. ప్రస్తుతం ఇది నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తోంది.

# సంతానం 'డెవిల్స్ డబుల్ నెక్స్ట్ లెవెల్' ట్రైలర్ విడుదల

తమిళ నటుడు సంతానం నటించిన 'డెవిల్స్ డబుల్ నెక్స్ట్ లెవెల్' తెలుగు ట్రైలర్‌ను తాజాగా విడుదల చేశారు మేకర్స్. ఈ సినిమా మే 16న విడుదల కాబోతుండగా.. 'డిల్లుకు దుడ్డు' సిరీస్‌లో రాబోతున్న నాల్గవ చిత్రం, ఈ సినిమాకు ఎస్.ప్రేమ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తుండగా.. గౌతమ్ వాసుదేవ్ మీనన్, సెల్వరాఘవన్, గీతికా తివారీ, యషికా ఆనంద్, కస్తూరి శంకర్, నిజల్గల్ రవి, మారన్, రాజేంద్రన్ వంటి నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ మూవీ నుంచి తెలుగు ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ట్రైలర్ చూస్తుంటే.. సినిమాకు రివ్యూలు ఇస్తూ వాటిని ఫ్లాప్ చేస్తుంటాడు సంతానం. అయితే సంతానం రివ్యూ వలన నష్టపోయిన ఒక వ్యక్తి దెయ్యం అయ్యి అతడిపై పగబట్టి.. ఒక లూప్‌లో పడేస్తాడు. అయితే ఆ లూప్‌లో చిక్కుకుపోయిన సంతానం మొట్ట రాజేంద్రన్ బయటకి ఎలా వచ్చారు అనేది ఈ సినిమా కథని తెలుస్తుంది. కామెడీ హారర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా ట్రైలర్ ప్రస్తుతం ఆకట్టుకుంటుంది. ఈ చిత్రాన్ని ఆర్యా 'ది షో పీపుల్' మరియు వెంకట్ బోయనపల్లి 'నిహారికా ఎంటర్‌టైన్‌మెంట్' బ్యానర్‌లపై నిర్మించారు.




# ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్‌లో శ్రద్ధా కపూర్!

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్, కేజీఎఫ్, సలార్ చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. చ%చీ=చీవవశ్రీ% అంటూ రానున్న ఈ ప్రాజెక్ట్‌ను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ శరవేగంగా షూటింగ్ జరుపుకుం టున్న విషయం తెలిసిందే. ఇప్పటికే హైదరాబాద్‌లోని పలు లొకేషన్స్‌లో ప్రశాంత్ నీల్ కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ సినిమాను వచ్చే ఏడాది (2026) సమ్మర్ కానుకగా.. జూన్ 25న ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఇదిలావుంటే ఈ సినిమాలో కథానాయికకు సంబంధించి ఒక సాలిడ్ న్యూస్ వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. సెకండ్ ఆఫ్‌లో ఇంపార్టెంట్ రోల్‌లో శ్రద్ధా కపూర్ నటించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. మరోవైపు దర్శకుడు ప్రశాంత్ నీల్ ఈ సినిమాను ఎన్టీఆర్ కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచేలా రూపొందించాలని పట్టుదలగా ఉన్నారు. అందుకే, స్క్రిప్ట్ విషయంలో ఆయన చాలా సమయం తీసుకున్నారని సమాచారం. ఇప్పటివరకు ప్రశాంత్ నీల్ తెరకెక్కించిన చిత్రాలన్నింటిలోకి 'డ్రాగన్' అత్యుత్తమంగా ఉంటుందని అభిమానులు అంచనా వేస్తున్నారు.





## 'మహావతార్: నరసింహ' గ్లింప్స్ విడుదల

హొంబలే ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తున్న భారీ యానిమేటెడ్ చిత్రం 'మహావతార్: నరసింహ'.. తాజాగా ఈ చిత్రం నుంచి గ్లింప్స్ విడుదలైంది. ఆపై సినిమా రిలీజ్ తేదీని కూడా మేకర్స్ ప్రకటించారు. కేజీఎఫ్,సలార్,కాంతార వంటి భారీ ప్రాజెక్ట్‌లను నిర్మించిన ఆ సంస్థ దర్శకుడు అశ్విన్ కుమార్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్ర ప్రీమియర్‌ను గోవాలో జరిగిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్(ఇఫ్ఫీ)లో ప్రదర్శించారు. పాన్ ఇండియా రేంజ్‌లో కన్నడ, తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో జులై 25న ఈ చిత్రం విడుదల కానుందని అధికారికంగా ప్రకటించారు. సామ్ సీఎస్ ఈ మూవీకి సంగీతం అందిస్తుండగా.. శిల్పా ధావన్, కుశాల్ దేశాయ్, చైతన్య దేశాయ్‌లు నిర్మిస్తున్నారు. మహావతార్ సిరీస్‌లో భాగంగా వస్తున్న తొలి సినిమా ఇదే కావడం విశేషం. అయితే, ఈ కథకు సీక్వెల్‌గా ఇతర అవతారాలతో పలు సినిమాలు రానున్నాయన మేకర్స్ హిట్ ఇచ్చారు. యానిమేషన్‌లో ఈ చిత్రం ఒక బెంచ్ మార్క్‌ను సెట్ చేస్తుందని దర్శకుడు తెలిపారు. ప్రహ్లాదుడి చరిత్ర, విష్ణువుకు, హిరణ్యకశిపునికి మధ్య జరిగిన యుద్ధాన్ని ఇందులో చూపిస్తున్నట్లు అశ్విన్ చెప్పారు. దీన్ని రూపొందించడానికి సుమారు నాలుగు సంవత్సరాలు పట్టిందని ఆయన చెప్పారు. మహావతార్ సిరీస్‌లో రానున్న తొలి సినిమాగా 'మహావతార్: నరసింహ' తెరకెక్కింది. దీనికి కొనసాగింపుగా ఇతర అవతారాలతో మరో రెండు సినిమాలు రాబోతున్నట్లు తెలుస్తోంది.



# డబ్బింగ్ షురూ.. ప్రభాస్ 'ది రాజా సాబ్' నుంచి లేటెస్ట్ అప్‌డేట్

పాన్ ఇండియా నటుడు ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం రాజా సాబ్ టాలీవుడ్ డైరెక్టర్ భలే భలే మొగాడివోయ్ ఫేమ్ మారుతి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నట్లు సమాచారం. అయితే ఈ మూవీ నుంచి తాజాగా ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. తాజా సమాచారం ప్రకారం, ప్రభాస్ వచ్చే వారం నుంచి తన పాత్రకు డబ్బింగ్ చెప్పడం ప్రారంభించనున్నట్లు తెలుస్తుంది. ప్రభాస్ అందుబాటులో ఉన్నంతసేపు అతడికోసం ప్రత్యేకంగా డబ్బింగ్ సెటప్‌ను కూడా ఏర్పాటు చేశారట. ప్రభాస్ మరికొన్ని రోజులు కేటాయిస్తే సినిమా షూటింగ్ పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తవుతాయని తెలుస్తోంది. అయితే షూటింగ్ ఆలస్యం అవ్వడం.. పోస్ట్ ప్రోడక్షన్ పనులు పెండింగ్ ఉండడంతో ఈ మూవీ విడుదల తేదీ ఎప్పుడు ప్రకటిస్తారా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. కాగా దీనిపై చిత్రబృందం క్లారిటీ ఇవ్వవలసి ఉంది. హారర్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. రిద్ధి కుమార్, సంజయ్ దత్ కీలక పాత్రల్లో మెరవనున్నారు.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,